

# పాన్ కట్టి... బూట్ పాలిష్ చేసి

- వినూత్నంగా పువ్వాడ ప్రచారం
- ప్రజల నుండి అపూర్వ ఆదరణ

2లో





మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
బుధవారం | 22 | నవంబర్ | 2023 | పేజీలు : 15


# కమల్‌రాజుని గెలిపించండి




-నియోజకవర్గమంతా దళితబంధు అమలు చేస్తాం
-మధిర ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్
-సభ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

**మధిర, నవంబర్ 21(మనం న్యూస్):** మధిరలో లింగాల కమల్‌రాజ్‌ను గెలిపిస్తే నియోజకవర్గమంతా దళితబంధు అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. మధిరలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క అడగకుండానే మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో దళితబంధు అమలు చేశామన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల జరిగిన ప్రయోజనమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఆలస్యమైందన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మధిర ప్రాంతం కూడా సస్యశ్యామలం అవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు, చచ్చేది లేదు. ఆ పార్టీకి 20 సీట్లకు మంచి రావని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అరడజను ముఖ్యమంత్రులున్నారని ఎద్దేవా చేశారు. భట్టి ముఖ్యమంత్రి కాడని జోస్యం చెప్పారు. నియోజకవర్గానికి ఆరు నెలలకొకసారి వస్తారని, ఆయన వల్ల మధిరకు ఉపయోగం లేదన్నారు.ధరణిని తొలగిస్తామని చెబుతున్నారు. భూమాత పథకం తెస్తారట. ఇది భూమేత పథకం అవుతుందని విమర్శించారు. కాంగ్రెస్సోళ్లను నమ్ముకుంటే గోస పడతారు. కరెంట్ ఉండదు. విద్యత్ సరఫరాకు మంగళం పాడతారు. అందుకే ఓటు అనే వజ్రాయుధంతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అభ్యర్థి గుణగణాలు, ఆయన వెనుక ఉన్న పార్టీ విధానాలు చూసి ఓటెయ్యాలని కోరారు. ఈ సభలో అభ్యర్థి లింగాల కమల్‌రాజు, లోకసభ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మన రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకోవాలి

-వైరా ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

15లో..



## అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం రెడ్యా నాయక్

కాంగ్రెసును బంగాళాఖాతంలో కలపాలి:కెసిఆర్

14లో..

# నేను రత్నం కాబట్టే 3 సార్లు గెలిపించారు

- కాంగ్రెస్‌కు 20 సీట్లు వస్తాయనుకుంటే కాకిలా ఎందుకు తిరుగుతున్నావ్...
- ఇందిరమ్మ రాజ్యమంటే అభివృద్ధి సంక్షేమం
- దళిత బంధు అమలుకు నేను సూచనలు చేయలేదా..?
- అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడం సరికాదు
- సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్
- కేసీఆర్ అవినీతిపై బిజెపి మౌనంగా ఉందంటూ విమర్శ



**ఖమ్మం, నవంబర్ 21(మనం బ్యూరో):** రాయేదో రత్నమేదో ప్రజలకు తెలుసు. భట్టి విక్రమార్క రత్నం లాంటి మనిషి కాబట్టే మధిర ప్రజలు మూడుసార్లు గెలిపించారు. కేసీఆర్ అనే ఓ బండ రాయిని.. రత్నం అనుకుని పదేళ్లు నెత్తిన పెట్టుకున్న ప్రజలు బండకేసి బాధడానికి రెడీ అవుతున్నారు. వంద మంది కేసీఆర్ వచ్చి మీటింగులు పెట్టినా నన్ను ఏం చేయలేరు, మధిర ప్రజలను కొనలేరంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. నువ్వు (కేసీఆర్), నీ కొడుకు, నీ అల్లుడు, నీ బిడ్డ ఎవరు వచ్చి ఎన్ని కుట్రలు చేసినా ఏం చేయలేరంటూ మండిపడ్డారు. ఇప్పుడే కాదు.. గతంలోనూ నన్ను ఓడించాలని కేసీఆర్ ఇలాగే ప్రయత్నించారు.. కానీ సఫలం కాలేకపోయారని విమర్శించారు. రాష్ట్రానికి దశా దిశా నిర్దేశం చేసే వ్యక్తిని గెలిపించాలని మధిర ప్రజలు కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేవలం 20 సీట్లే వస్తాయని భావిస్తే.. కాకిలా ఎందుకు తిరుగుతున్నారు. నన్ను గెలిపించండి.. నా అభ్యర్థిని గెలిపించండని లెక్కకు మిక్కిలిగా సభలు పెడుతున్నావంటూ ప్రశ్నించారు. గజ్వేల్లో గెలవలేనని కామారెడ్డి వెళ్లిన కేసీఆర్.. కాంగ్రెస్ ఓడిపోతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కేసీఆరుకే దిక్కులేదు.. కేసీఆర్ పెట్టిన అభ్యర్థి మధిరలో ఏం గెలుస్తారు..?, రాష్ట్రానికి దశ దిశా నిర్దేశించే వాళ్లు మధిర నుంచి ఎన్నికవ్వాలని తమ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలకు పైగా విజయం సాధించబోతోందని జోస్యం చెప్పారు. తెలంగాణ సీఎం ఎవరో తమ అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే అభివృద్ధి సంక్షేమం. సంస్కరణ తీసుకొచ్చి భూములు 2లో..



# కెసిఆర్ కి ఓటమి భయం పట్టుకుంది

-మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
-బిఆర్ఎస్ కుటుంబ పాలనకు స్వస్తి పలకండి
-కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి
-రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- మాజీ ఎంఎల్ఏ బాలసాని లక్ష్మీనారాయణ
-అత్యధిక మెజారిటీతో గెలిపించండి: పోదెం
నియోజకవర్గంలో పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్

వివరాలు 2లో..

# కెసిఆర్ కి ఓటమి భయం పట్టుకుంది

**-మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**-బిఆర్ఎస్ కుటుంబ పాలనకు స్వస్తి పలకండి**
**-కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి**
**-రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**- మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీనారాయణ**
**-అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ని గెలిపించండిః పోదెం**
**- నియోజకవర్గంలో ఒక్కసారిగా పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్**
**- నాయకుల రాకతో జనసంద్రంగా మారిన చర్ల**



**చర్ల, నవంబర్ 21:(మనం న్యూస్ )ః** కేసీఆర్కు ఓటమి భయం పట్టుకుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ ను బస్టాండ్ సెంటర్ లో నిర్వహించారు.ఈ మీటింగ్తో కార్యకర్తల్లో నయా జోష్ నెలకొంది. కాంగ్రెస్ నాయకత్వం ఊహించినట్లుగానే భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలివచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగింది. దీనికి తోడు కాంగ్రెస్ నేతల మధ్య ఐక్యతరాగం ఆ పార్టీ శ్రేణులు అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చినట్లు అయింది. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కార్నర్ మీటింగ్ లో .ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు. ముందుగా చర్ల చేరుకున్న నాయకులు డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి వేల మంది కాంగ్రెస్ అభిమానులతో భారీ ర్యాలీతో బస్టాండ్ సెంటర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దు.. భద్రాచలం నియోజకవర్గంతో తనకు విడదీయరాని బంధం ఉందని తాను మొదటగా చర్ల మండల కేంద్రంలో అప్పటి టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సమక్షంలో టిడిపి సభ్యత్వం తీసుకున్నానని, నాటి నుంచి నేటి వరకు ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయటం జరిగిందని అన్నారు. మరుమూల ప్రాంతాలకు రోడ్లు, వంతెనలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన హయాంలో చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వమేనని చర్ల మండలాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిచేలా చేసే బాధ్యత తనదేనని. నిస్వార్థపరుడు గిరిజన బిడ్డ అయినటువంటి పోదెం వీరయ్య ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

**కెసిఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలకండి : పొంగులేటి**

రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని అమరులు త్యాగాలు చేస్తే నేడు కెసిఆర్ కుటుంబం భోగాలు అనుభవిస్తుందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకుల అండదండలతో జిల్లాలో అక్రమాలకు తెర లేపారని పేదల స్థలాలు,పొలాలు లాగేసుకుంటున్నారని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికార పార్టీ నాయకులు డబ్బు ఆశ చూపిన లొంగని వ్యక్తి పొందెం వీరయ్య అని అన్నారు. అలాంటి నిస్వార్థపరుడు మంచి వ్యక్తిని మళ్లీ ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు.

**తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమేః బాలసాని**

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కి రెండు కళ్ళు లాంటి వ్యక్తులు తుమ్మల,పొంగులేటి, వారిద్దరి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి పథంలో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నడుస్తుందన్నారు. నియోజకవర్గంలో కొంతమంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే ప్యాకేజీలకు కక్కుర్తి పడి పార్టీలో చేరి ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటి వారికి కను విప్పు కలిగేలా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకోవద్దనే ఉద్దేశంతోనే సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని. బిఆర్ఎస్ నేతలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారు.. వారి మాయ మాటలు నమ్మకండని అన్నారు.

**అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించండిః పొదెం**

నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా మనల్ని దోచుకుని సంపాదించిన సొమ్ముతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు అధికార పార్టీ కుట్రలు పన్నుతుందన్నారు. వాళ్ల చెప్పే మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మన బతుకులు ఆగం చేస్తారని హెచ్చరించారు. దళిత బంధు పేరుతో దళితులనే దగా చేస్తున్న దగాకోర్లకు మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తమ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో తుమ్మల, పొంగులేటి,బాలసాని పర్యటనలతో కాంగ్రెస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకు వెళ్తుందని పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ నాయకులతోపాటు టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి ఇర్పా శాంతా, ఎంపీటీసీలు మడకం పద్మ, తాటి జ్యోతి, సర్పంచులు సోడి చలపతి, ఎలకం నరేంద్ర, లింగాపురం సర్పంచ్, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, జవ్వాది రవి కుమార్, బండారు రామకృష్ణ, దేవ భక్తుని రామకృష్ణ ( ఆర్కె ) చీమకుర్తి వీరభద్రం, తడికల లాలయ్య, తోటమల్ల వరప్రసాద్ , తాటి రామకృష్ణ, మండల ముఖ్య నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నేను రత్నం కాబట్టే 3 సార్లు గెలిపించారు

(మొదటి పేజీ తరువాయి)

పంచడం, హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవంతో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు తొలగించడానికి ఇందిరమ్మ రాజ్యంలోనే 20 సూత్రాలు తెచ్చారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ పని, పింఛన్లు, బ్యాంకుల జాతీయకరణ, మిశ్రమాధిక విధానాలు, బహుళార్థక సాధక ప్రాజెక్టులు ఇలా అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యమన్నారు. బాంచన్ దొర అనే వారిని బానిసలనుంచి విముక్తి చేసి నిటారుగా నిలబెట్టింది ఇందిరమ్మ రాజ్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యం వద్దని ఫ్యూడలిస్టుల రాజ్యంలోకి తీసుకొని వెళ్లాలని అనుకుంటున్నావా కేసీఆర్? అంటూ ప్రశ్నించారు. సీఎంగా ఉండి కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయ్యారు. సీఎల్పీ నేతగా నా నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తూనే రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ప్రయత్నించానన్నారు. దళిత బంధు అమలు విషయంలో కేసీఆర్ నన్ను ఆహ్వానించింది నిజం కాదా..? నేను సూచనలు చేసింది నిజం కాదా..?అని ప్రశ్నించారు. దళిత బంధును కేసీఆర్ ఓట్ల కోణంలో మాత్రమే చూశారన్నారు. భట్టి విక్రమార్కకు భయపడే ముఖ్యమంత్రి కేసీఆర్ మధిరకు దళిత బంధు ఇచ్చారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను లెక్కలతో సహా అసెంబ్లీలో నిలదీయడంతో దళిత బంధు తెచ్చారని విమర్శించారు. విద్యుత్ ఉత్పత్తికి కేసీఆర్ చేసిందేమిటీ..?గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మాణం చేసిన పవర్ ప్రాజెక్టుల వల్ల ఇప్పుడు కరెంటు కొరత లేదు, తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో సోనియా గాంధీ రాష్ట్రానికి నాలుగు శాతం ఎక్కువగా కరెంటు కేటాయించరాన్నరు. కెసిఆర్ ప్రారంభించిన భద్రాద్రి, యాదాద్రి ఇప్పటికీ ఉత్పత్తి ప్రారంభం కాలేదు, కరెంటు ఎక్కడినుంచి తెచ్చి కేసీఆర్ ఇస్తున్నాడని ప్రశ్నించారు. తానే కరెంటు ఇస్తున్నానని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉంది. ముఖ్యమంత్రి స్థాయిలో అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. ధరణి గురించి మేం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. ఇంకా ధరణి గురించి కేసీఆర్ ఏం చర్చిస్తారు..? నేను మూడు సార్లు గెలిచినా మధిర సమస్యల పరిష్కారానికి కృషి చేశాను కేసీఆర్ రాష్ట్ర సంపదను దోచుకున్నారు.. నేను మధిర సంపదను దోచుకోలేదు.. అభివృద్ధి చేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపదను కేసీఆర్ కుటుంబ సభ్యులు దోపిడీ చేసేస్తున్నారు. కేసీఆర్ లాంటి వాడు 50 ఏళ్ల క్రితం అధికారంలోకి వచ్చుంటే గుండు సూది కూడా ఉత్పత్తి చేయలేకపోయేవాళ్లం. పదేళ్లల్లో కేసీఆర్ అప్పులు తప్ప చేసిందేముంది..? ఏమైనా అంటే కాళేశ్వరం అంటారు.. కాళేశ్వరం ఏమైందో చూశారుగా..?కేసీఆర్ చేసిన అవినీతిపై బీజేపీ ఇన్నాళ్లూ ఏం చేస్తున్నారు..? గాడిదలు కాస్తున్నారా..?కేసీఆరుకు కాళేశ్వరం ఏటీఎంగా మారిందని కేంద్ర హోం మంత్రే చెప్పారు.. ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మధిరలో 40 వేల నుంచి 50 వేల మెజార్టీతో గెలుస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్సి రాములు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కల్వకుంట్ల రమ్యారావు తదితరులు పాల్గొన్నారు.

## పాన్ కట్టి...బూట్ పాలిష్ చేసి

**వినూత్నంగా పువ్వాడ ప్రచారం : ప్రజల నుండి అపూర్వ ఆదరణ**






**ఖమ్మం, నవంబర్ 21(మనం బ్యూరో)ః** పాన్ కట్టి, బూట్ పాలిష్ చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం కార్పొరేషన్ 45వ డివిజన్ నందు వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. స్టేషన్ రోడ్ లో గల పాన్ షాప్ నందు స్వయంగా పాన్ కట్టి అక్కడికి వచ్చిన ప్రజలకు అందించి ఓట్లు అభ్యర్థించారు. కార్పొరేటర్ బుడిగం శ్రీను కు పాన్ తినిపించి బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. స్టేషన్ రోడ్ సెంటర్ నందు చెప్పుల దుకాణం నందు చర్మకారుడితో కలిసి చెప్పులు కుట్టి నేనూ బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నా అని తెలిపారు. శ్రామికుల కష్టంలో, సుఖంలో ఎప్పుడూ ఉన్నానని గుర్తు చేశారు. అనంతరం చాయి హోటల్ నందు స్వయంగా పాలు, టి పోడి వేసి చాయి చేసి అక్కడ ప్రజలకు అందించారు. చాయి చేస్తా.. ఓట్లు పడతా అంటు హోటల్ నిర్వాహకులతో సరదాగా చిరునవ్వులు కలిపారు. మహిళలు, చిన్నారులతో సెల్ఫి లు దిగుతూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కార్ స్టిరింగ్ ను చేతుల తో చూపిస్తూ ఓట్లు అభ్యర్ధించారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం ను ఆదరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆ ర్ఎస్ ప్రభుత్వం ను అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కారు గుర్తు పై ఓటు వేయాలని కోరారు.

# సీపీఐ బలపర్చిన రాందాస్ నాయక్ ని గెలిపించండి

– రాష్ట్ర నాయకులు నల్లమల చక్రవర్తి పిలుపు



**ఏన్కూరు, నవంబర్ 21(మనం న్యూస్):** సిపిఐ పార్టీ బలపరిచిన వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ను గెలిపించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమల చక్రవర్తి పిలుపునిచ్చారు. మంగళవారం ఏన్కూరులోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పది సంవత్సరాలుఒక నియంతలా పరిపాలిస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందాడని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారని, రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను అప్పులపాలు చేశారాని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. సకల జనుల పోరాటంతో ఏర్పడిన తెలంగాణలో కేవలం తన కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ ని గెలిపించాలన్నారు. వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంగం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, టీడీపీ జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, సీపీఐ జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం, నాయకులు తాళ్లూరి నరసింహారావు, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివ, చీకటి పుల్లయ్య, భువనేశ్వరాజు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వర్దబోయిన శ్రీను, లెనిన్, పాశం శ్రీనివాసరావు, రేగళ్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**ఏన్కూరు, నవంబర్ 21(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ వైరా ప్రజా ఆశీర్వాద సభకు మంగళవారం మండల బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ సభల్లో పాల్గొంటూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. వైరా సభను విజయవంతం చేయాలంటూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం పిలుపుమేరకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సభకు జిల్లా దిశా కమిటీ సభ్యులు బాధావత్ బాలాజీ, జడ్పిటిసి బాదావత్ బుజ్జి, పార్టీ మండల అధ్యక్షులు బానోతు సురేష్ నాయక్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎంకు అవకాశం ఇవ్వండి

– సిఐటియూ జాతీయ నాయకులు మందడపు సాయిబాబు – బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను తిరస్కరించండి




**ఏన్కూరు, నవంబర్ 21(మనం న్యూస్):** ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎంకు ఒక అవకాశం ఇవ్వాలని సిఐటియూ జాతీయ నాయకులు మందడపు సాయిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించేవిగా అభిప్రాయపడ్డారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన 10 ఏళ్లలో అన్ని ఎన్నికల హామీలను అమలు చేశానన్న కేసీఆర్ వన్నీ అబద్ధాలేనన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలంటూ తెచ్చుకున్న తెలంగాణలో ఖాళీగా ఉన్న పోస్టులను కేసీఆర్ భర్తీ చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో 25 లక్షల నిరుద్యోగులు ఉన్నారని, ఉపాధ్యాయ, వైద్యుల పోస్టులను భర్తీ చేయలేదన్నారు. రైతుల పంటకు మద్దతు ధర, కాంట్రాక్టు, ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కేజీ టు పీజీ విద్య, గిరిజనేతరులకు పోడు పట్టాలు, జర్నలిస్టుల ఇంటి స్థలాలంటూ కేసీఆర్ ప్రభుత్వం అందరినీ విస్మరించిందన్నారు. ప్రజా సమస్యలపై శాసనసభలో పోరాడే కమ్యూనిస్టులకు అవకాశమివ్వాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను తిరస్కరించాలన్నారు. వైరా నియోజకవర్గంలో సిపిఎం పార్టీ అభ్యర్థి భూక్య వీరభద్రం సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, మండల నాయకులు భూక్య బాలాజీ, గుడ్ల వెంకటేశ్వరరావు, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, శ్రీను, నరసింహారావు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ పట్ల హర్షం



**కారేపల్లి, నవంబర్21 (మనం న్యూస్);** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో సాధారణ బెయిలు రావడం పట్ల సింగరేణి మండలం టిడిపి నాయకులు మంగళవారం కారేపల్లి లో మిఠాయిలు తినిపించుకొని వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి మండపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రమ కేసులతో చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేసి సుమారు 50 రోజులపాటు జైల్లో ఉంచారన్నారు. గతంలోనే చంద్రబాబు తరపు న్యాయవాదులు సాధారణ బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినా తీర్పు రిజర్వుల్లో ఉందని, ప్రస్తుతం సాధారణ బెయిలు ఇవ్వడంతో పాటు చంద్రబాబు కేసులో సిఐడి అధికారుల పనితీరును హైకోర్టు తప్పు పట్టడం చూస్తుంటే ప్రభుత్వం కావాలని సిఐడి అధికారులు భుజాలపై గన్ను పెట్టి చంద్రబాబును కాల్చాలని చూస్తుందన్నారు. ఇలాంటి చర్యలను న్యాయవ్యవస్థ ఉపేక్షించదనే విషయం మరొకసారి రుజువైందని అన్నారు. నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం శ్రమించే రాజకీయ నాయకులలో చంద్రబాబు స్థానం ఎప్పుడూ మొదటిగానే ఉంటుందని, అటువంటి వ్యక్తి పైన ఇటువంటి అక్రమ కేసులు ఎప్పటికి నిలవమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్ని శ్రీనివాసరావు, కంచి రమేష్, దుగ్గినపూడి కొండలరావు, ఎండి యాకూబ్ అలీ, కాసాని లక్ష్మీనారాయణ, బొగ్గారపు ముఖర్జీ, అబ్బయ్య, గుగులోతు సక్రు, బందే అలి తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం



**కారేపల్లి రూరల్, నవంబర్21 (మనం న్యూస్);** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలో రాందాస్ నాయక్ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం సింగరేణి మండల పరిధిలోని పొల్లంపల్లి తండా, మోకాళ్ళగుంపు, అలియాతండా, ఊసిరికాయలపల్లి, నడిమూరు, సీతారాంపురం, కొత్తూరుతండా, చిన్నమడంపల్లి, మోకాళ్ళరామయ్య, లాలు తండా, పెద్దమడంపల్లి, చర్లపల్లి, బస్వాపురం, అనంతరంతండా, గాంధీనగర్, కొమ్ముగూడెం, ముత్యాల గూడెం గ్రామాలలో పర్యటించారు. అడుగడుగునా ప్రజలు రాందాస్ నాయక్ కి ఘన స్వాగతం పలికారు. బాణాసంచాలు కాల్చుతూ, డీజే చప్పుల నడుమ బంజారా మహిళలు నృత్యం చేస్తూ మాలోత్ రాందాస్ నాయక్ కి వీర తిలకం దిద్ది తమ గ్రామాలలోకి ఆహ్వానించిన తీరు కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ముందుగా శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో రాందాస్ నాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారి కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రాందాస్ నాయక్ మాట్లాడుతూ తల తాకట్టు పెట్టయినా సరే పోడు భూముల పట్టాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని, కాంగ్రెస్ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించండి అసెంబ్లీలో మీ తరఫున పోరాడతానని అన్నారు. నిత్యం పోడుని నమ్ముకుని జీవనం కొనసాగించే ప్రజలకు పోడు పట్టాలిస్తానని చెప్పి లక్షల్లో పోడుదారులుంటే! కంటి తుడుపుగా వందల్లో పోడు పట్టాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో కెసిఆర్ పరిపాలనలో ప్రజలు విసిగి పోయారని అన్నారు. ఎక్కడ చూసినా ఇందిరమ్మ ఇండ్లే తప్ప డబుల్ బెడ్రూమ్ ఆనవాళ్లు కూడా లేవని అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన బ్రతుకుల్లో వెలుగులు వస్తాయి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించండి!అసెంబ్లీలో మీ తరఫున పోరాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మేదరి ప్రతాప్, వాంకుడోత్ గోపాల్ నాయక్, నాయకులు పోట్ల మాధవి, మల్లెల నాగేశ్వరరావు, ఇమ్మడి తిరుపతిరావు, గూగులోత్ శ్రీనునాయక్, సొసైటీ డైరెక్టర్ భానోత్ హిరాలాల్, బానోత్ దేవ్లానాయక్, భాగం నాగేశ్వరరావు, కోటి అప్పారావు, బానోతు రామ్మూర్తి నాయక్, తోటకూరి రాంబాబు, ధారావత్ భద్రు నాయక్, గుగులోతు నాగవేణి, సపావట్ నాగులు, పోలూరి రామారావు, దూదిపాళ్ళ భాస్కర్, మొగిలి ఆదినారాయణ, ఈసాల నాగేశ్వరరావు, మండేపూడి సత్యనారాయణ, ధారావత్ బద్రు నాయక్, గూగులోత్ కళ్యాణ్, ధోని, రెడ్డబోయిన జగ్గయ్య, భుక్యా మాన్సింగ్, గుమ్మడి నాగేశ్వరరావు, బోడ సేట్రామ్, మజీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి ప్రచారంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ



**కూసుమంచి, నవంబర్ 21 ( మనం న్యూస్ ) :** వైయస్సార్ తెలంగాణ పార్టీఅధినేత్రి వైయస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీలచెరువు గ్రామంలో , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ , ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పాలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, కూసుమంచి మండల అధ్యక్షులు వైవిడి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బానోతు ఉపేందర్ ,యూత్ అధ్యక్షులు గంగారెడ్డి ,నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదాబాబు, నేలకొండపల్లి మండల బీసీ నాయకులు బోయిన ఉపేందర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జెండా ఎవరు పెట్టుకోవద్దు

– ఎన్నికలకు ఐదు రోజుల ముందు నిర్ణయం చెప్తాం – విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి

**కారేపల్లి, నవంబర్21 (మనం న్యూస్);** వైరా నియోజకవర్గానికి పోటీ చేసే ఏ అభ్యర్థులు తెలుగుదేశం జెండా పెట్టుకోవద్దని, పార్టీ అధికారిగా ఇప్పటివరకు ఎవరికీ మద్దతు ప్రకటించలేదని జిల్లా అధికార ప్రతినిధి మండపూడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కారేపల్లిలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ ఎన్నికలలో పోటీ చేయవద్దని రాష్ట్ర పార్టీ నిర్ణయం మాత్రమే తీసుకుందని, అధికారికంగా ఎవరికి మద్దతు తెలపలేదన్నారు. కొంత మంది అభ్యర్థులు తమ సంప్రదించకుండానే తెలుగుదేశం జెండాను పెట్టుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్టీ జెండాను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించవ ద్దన్నారు. పార్టీ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎవరికి మద్దతు తెలపాలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని, తమను సంప్రదించే పార్టీలతో రాష్ట్ర పార్టీ చర్చిస్తుందని,



లేనిపక్షంలో ఎన్నికలకు ఐదు రోజుల ముందుగా పార్టీ తీసుకునే నిర్ణయం ప్రకారం పని చేస్తామన్నారు. అదేవిధంగా వైరా నియోజకవర్గంలో తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి అని డోర్ పోస్టర్లు, కరపత్రాలపై ప్రచూరిం చారని, వెంటనే తొలగించాలని లేకపోతే అభ్యర్థి పర్యటన సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్ని శ్రీనివాసరావు, కంచి రమేష్, దుగ్గినపూడి కొండలరావు, ఎండి యాకూబ్ అలీ, కాసాని లక్ష్మీనారాయణ, బొగ్గారపు ముఖర్జీ, అబ్బయ్య, గుగులోతు సక్రు, బందే అలి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

.. గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన కందాళ

**కూసుమంచి, నవంబర్ 21 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం తుర్కగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన, నాయకులు కార్యకర్తలు ,పెద్ద ఎత్తున పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డీ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున భారీగా చేరినారు, దీంతో తురకగూడెం గ్రామంలోో టిఆర్ఎస్ పార్టీ పెద్ద పార్టీగా ఆవిర్భవించినది, పార్టీల నుండి చేరిన వారికి కందాల ఉపేందర్ రెడ్డి , గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించినాడు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, కొమ్ము వెంకటేశ్వర్లు నాలుగో వార్డు, కొమ్ము సత్యవతి ,కొమ్ము వెంకటేష్ , గణపవరపు వీరభద్రం మాజీ వార్డు సభ్యులు ,వసుకుల వీరన్న, గ్రామ సర్పంచి కౌసల్య లింగయ్య , అధ్యక్షులు





కొమ్ము వెంకటేష్ ,బీసీ సెల్ అధ్యక్షులు బొల్లం వెంకటేష్ , గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు వస్తువుల వీరప్రసాద్, యూత్ అధ్యక్షులు బొల్లం వినయ్ కుమార్,, బొల్లం ఉదయ్ ,బొల్లంబొల్లం శ్రీనివాస్ ,బొల్లం బాలకృష్ణ లాయర్ , బొల్లం నాగరాజు ,బొల్లం బాలక్రిష్ణ సేటు ,మల్లెబోయిన వెంకటేశ్వర్లు , కన్నబోయిన జీడయ్య ,భూతం చుక్కయ్య ,బయ్య వెంకన్న వార్డు , నెంబర్ ,జూలూరు రంబయమ్మ వార్డు నెంబర్ ,తదితరులు ఈ కార్యక్రమాలు పాల్గొని విజయవంతం చేసినారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే కెసిఆర్ ను ఇంటికి పంపాలి

– ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ

**కూసుమంచి ,నవంబర్ 21( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే, నమ్మించి మోసం చేసిన కేసీఆర్ ను ఇంటికి పంపాలని, కేసీఆర్ గద్దె దిగితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఉస్మానియా విద్యార్థి ,జేఏసీ మరియు ,ఎం ఎస్ ఎఫ్ సంఘాలు తెలిపాయి , 1200 మంది విద్యార్థి బలిదానాలతో..., ఎంతోమంది యువతి యువకులు లాటి దెబ్బలు తిని, కేసులపాలై త్యాగాలతొ సాధిస్తే తెలంగాణ వచ్చింది. త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణలో అన్ని ఉద్యోగాలు కేసీఆర్ కుటుంబమే పొందుతూ నిరుద్యోగులను బిచ్చగాళ్ళుగా మారుస్తున్నారు.అని జేఏసీ నేతలు అన్నారు , ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు మల్లారెడ్డి ,పల్లా రాజేశ్వర్ రెడ్డి , యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడమే కాక వారికి ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ మరియు మిగతా యూనివర్సిటీలను పట్టించుకోవడం లేదు నిరుద్యోగుల భవితవ్యంతో ముడిపడి ఉన్న టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ అంశంలో నిరుద్యోగుల పొట్టని కొట్టారు ఎట్లాంటి నియామకాలు లేకుండా తెలంగాణను నిరుద్యోగుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది ఉద్యోగాలు రాలేదని సొంత రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెలంగాణ నిరుద్యోగులు నెట్టివేయబడ్డారు అని విమర్శించారు, టీఎస్పీఎస్సీ రద్దు తో పాటు గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షలు రద్దుచేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుకున్నారు. ఇట్లాంటి కేసీఆర్ కు బుద్ధి చెప్పకపోతే ఉద్యోగాలు రాక కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆత్మహత్యలే శరణమయితాయి కావున విద్యార్థి తల్లిదండ్రులు నిరుద్యోగ యువకులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు బాగా ఆలోచించి కేసీఆర్ ను ఓడించడానికి నిర్ణయం తీసుకోవాలని మీ బిడ్డలుగా విద్యార్థి సంఘాల నాయకులుగా కోరుతున్నాం. పొంగులేటి శ్రీనన్న గెలుపు ద్వారా రాబోయే ప్రభుత్వంలో విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని బలంగా విశ్వసిస్తూ పాలేరు నియోజకవర్గం లో పొంగులేటి శ్రీను అన్నగారి గెలుపుకు ఓయూ జేఏసీ మద్దతుగా పనిచేస్తుందని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వారు , తప్పెట్ల ప్రవీణ్ కుమార్‌మాదిగ స్టూడెంట్ ఫోరంరాష్ట్ర అధ్యక్షుడు, విద్యార్థులుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాజేష్ పిడమర్తి, అశోక్, మధు, తరున్, శివ మని, గణేష్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో చట్టాలపై అవగాహన తప్పనిసరి



**కారేపల్లి రూరల్, నవంబర్21 (మనం న్యూస్);** ఏజెన్సీలో గిరిజన చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావిద్ పాష అన్నారు. మంగళవారం న్యాయమూర్తి కారేపల్లి మండలాె మేకల తండా లోని గురుకుల బాలికల పాఠశాల లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థుల కు ఉచిత న్యాయ సేవల గురించి, భారత రాజ్యాంగ విషయాలని గురించి వివరించారు. న్యాయ సేవల చట్ట ప్రకారం ఆదివాసీలు, షెడ్యూల్ తరగతుల వారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులు అన్నారు. విద్యార్థి దశ నుంచే వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఈ అవగాహన తప్పు ఒప్పుల విచక్షణ కలిగిస్తుందన్నారు. చట్టాలపై అవగాహనతో సమాజంలో బాధ్యతగా మెలుగుతారన్నారు. లో ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ హచ్యా, ఉపాధ్యాయులు సూర్య, భాస్కర్ రావు, చంద్రయ్య, మోహన్, సీతారాం, మానస, వార్డెన్ సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో భారీ చేరికలు



**కారేపల్లి రూరల్, నవంబర్21 (మనం న్యూస్);** రాందాస్ గెలుపును కాంక్షిస్తూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్లో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం బానోతు రుప్లా, ఎంపీటీసీ భానోత్ రమేష్, సుడిగాలి బిక్షమయ్య, మొగిలి ఆదినారాయణ ఆధ్వర్యంలో చిన్నమడం పల్లి, కొత్తూరు తండా, లాల్ తండా, మోకళ్ల రామయ్య గుంపు గ్రామాలకు సంబంధించిన 50 మందికి నియోజకవర్గ అభ్యర్థి రాందాస్ నాయక్, జిల్లా అధ్యక్షుడు వాళ్ల దుర్గాప్రసాదులు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ హుస్సేన్, కుర్స సీతారాములు, ఈసాల రవి, కొంచ రమేష్, అజ్మీర రవి, కేలోత్ రాందాస్, కేలోత్ జానీ, బద్య, మాలోత్ సుక్య, బిఖ్య, బాదావత్ భాష, సిత్యా బాలరాజు, లాల్ తండా, అజ్మీర రమేష్, సుమన్, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కందాల గెలుపుకై కృషి చేస్తున్న నెహ్రూ నాయక్



**తిరుమలాయపాలెం, నవంబర్ 20 (మనం న్యూస్):** గిరిజన సమస్యల కోసం నిరంతరం పనిచేస్తున్న కందాళ ఉపేందర్ రెడ్డికే ఓటు వేసి గెలిపించాలని పాలేరు నియోజవర్గ సృజన గిరిజన సేవాలాల్ అధ్యక్షులు గుగులోలోత్త్ నెహూరు నాయక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గిరిజన తండాలను గ్రామపంచాయతీ సర్పంచులు ఏర్పాటుచేసిన ఘనత మన అందాల కందాళ ఉపేందర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. గత నెల రోజుల నుండి పాలేరు నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో గిరిజన తండాల్లో విస్తృతంగా ఉపేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవాలాల్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భూక్య బద్రు నాయక్ బో డ వీరన్న భూక్య మంగ్య పాల్గొన్నారు.

# పాలేరు అభివృద్ధికి నిరంతరం శ్రమించా

..టిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, నవంబర్ 20)మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి అనునిత్యం శ్రమిస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం పేదల వెంటే ఉన్న నన్ను నవంబర్ 30 తేదీన జరిగే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కందాల ఉపేందర్ రెడ్డి కోరారు. తిరుమలాయపాలెం మండలంలో ఇసాపురం కేశవాపురం తిప్పారెడ్డిగూడెం అజ్మీర్ తండా రాక కాశి తండాపలు జల్లేపల్లి అథసైపేట హైదర్ సాయిపేట పడమటి తండా మాదిరి పురం మాందాపురం సు బ్లేడు గ్రామాలు జరిగిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా సభల్లో ఆయన మాట్లాడుతూ పాలేరు ప్రజల కోసం ప్రతి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు నా సొంత ఖర్చులతో చనిపోయిన ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు చదువుకునే విద్యార్థులకు మండల పాలేరు నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరకు రాజకీయాల నిమిత్తం లేకుండా అనేక దేవాలయాలకు నా సొంత ఖర్చులతో గుడులు బడులు నిర్మించిన ఘనత నాకే దక్కుతుందని నన్ను ఈ నెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి అఖండ విజయంతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న సర్పంచులు వంచర్ల



అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి సమీరా రామ్మోహన్ రెడ్డి మట్ట కర్ణ శ్రీ కృష్ణ రావు గుగులోత్ సుగుణ బద్రు నాయక్ తమిర వెంకటరెడ్డి ఆలస్యం నాగేశ్వరావు మాజీ ఎంపీపీ ఆలు దాసు ఆంజనేయులు వెంకటరెడ్డి కేసు రాజు శ్రీలత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గూటికి చేరిన ఎంపీపీ మెండెం లలిత వెంకన్న

**మధిర,నవంబర్21(మనం న్యూస్)**: మధిర మండల ఎంపీపీ లలిత వెంకన్న దంపతులు కాంగ్రెస్ తీర్థాన్ని పంచుకున్నారు.ముదిగొండ మండలం పెద్ద మండవ గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చి భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎంపీపీ దంపతులు.మధిర ఎంపీపీ దంపతులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ సిద్ధాంతాలను నచ్చి వారం రోజుల్లో ఇద్దరు బిఆర్ఎస్ కాంగ్రెస్ గూటికి చేరారు.కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకుల చేరికలు,కాంగ్రెస్ దూకుడు కి టిఆర్ఎస్ అభ్యర్థి కన్ను తింటున్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో నూతనంగా జాయిన్ అయినా లలిత ఈ సందర్భంగా మాట్లాడుతూమార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అన్నమాట రాష్ట్రంలో వచ్చేనెల 3న నిజం కాబోతున్నది అని అన్నారు.భట్టి విక్రమార్క గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని,కాంగ్రెస్ పార్టీ నే నాకు నిజమైన అభయహస్తం అందుకే కాంగ్రెస్



పార్టీలో చేరినట్లు హామీ సందర్భంగా తెలియజేశారు.

# సండ్ర కి మద్దతు తెలిపిన తాపీ యూనియన్

**కల్లూరు, నవంబర్ 21 (మనం న్యూస్):**మండల కేంద్రంలోని తాపీ వర్కర్ల యూనియన్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. పుల్లయ్య బంజర రోడ్ లో గల వెల్లంకి ఎస్టేట్ నందు తాపీ యూనియన్ సభ్యులతో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జరిగిన సమయంలో జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు మరియు బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో మా ఓటు సండ్రాకే నని స్పష్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గం లో సంక్షేమ పథకాలను అమలు పరచటంలో నిరంతరం కృషి చేశారని నియోజకవర్గంలో కీలకపాత్ర పోషించి 1000 కోట్లతో అభివృద్ధిని చేశారని అలాంటి మహా నాయకుడికి మద్దతు ఇస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి పరిచే అవకాశాలు ఉంటాయని మండల అభివృద్ధికి, ప్రజలకి సుపరిపాలన అందించాలంటే సండ్రా కే ఓటేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పెదగంటి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే కమ్లి, వార్డు సభ్యులు దార్ల నరసింహారావు, కొత్తపల్లి



వెంకటేశ్వర్లు, మండల తాపీ యూనియన్ అధ్యక్షులు ఉప్పు నరసింహారావు, ఉపాధ్యక్షులు అల్లు ఆశీర్వాదం, కోశాధికారి ఎస్కే మాబు, గౌరవ అధ్యక్షులు యం పిచ్చిరెడ్డి, నజీర్, తాపీ యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐద్వా నాయకురాలు చంద్రకళ మృతి

**కారేపల్లి, నవంబర్ 21 (మనం న్యూస్)** ; కారేపల్లి మండలం చీమలపాడుకు చెందిన ఐద్వా నాయకురాలు సీపీఎం సీనియర్ నాయకులు ఎరిపోతు భద్రయ్య సతీమణి ఎరిపోతు చంద్రకళ (56) మంగళవారం మృతి చెందారు. కొంతకాలంగా గుండెసంబంధిత వ్యాధితో బాధపడుతున్న చంద్రకళ చికిత్స తీసుకుంటున్నారు. పరిస్థితి విషమించి మృతి చెందారు. టంద్రకళ మృతి విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బంతు రాంబాబు, జిల్లా నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండలకార్యదర్శి కే.నరేంద్రలు చీమలపాడు వెళ్ళి చంద్రకళ మృతి దేహాన్ని సందర్శించారు. మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లుఆర్పించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా మాట్లాడుతూ చీమలపాడులో ఎరిపోతు చంద్రకళ కుటుంబం పార్టీకి పెట్టని కోట ఉందన్నారు. భర్త భద్రయ్య పార్టీ కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తుంటే చంద్రకళ ప్రోత్సహించేదన్నారు. చంద్రకళ మృతి ఆమె కుటుంబానికే కాక చీమలపాడు ప్రాంతంలో ఉద్యమానికి తీరన లోటన్నారు. నివాళ్లు ఆర్పించినవారిలో నివాళ్లుఆర్పించిన వారిలో ఐద్వా రాష్ట్ర నాయకులురాలు మెరుగు రమణ, సీపీఎం నాయకులు కరపటి సీతారాములు,



మద్దెల నాగయ్య, యనమగండ్ల రవి, మాలోత్ రాంకోటి, మన్నెం బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## పోరాట యోధుడిని గెలిపించుకుందాం



**కారేపల్లి, నంబర్ 21 (మనం న్యూస్) ;** వైరా నియోజవర్గంలో సీపీఎం అభ్యర్ధి పోడు పోరాట యోధుడు భూక్యా వీరభద్రంను గెలిపించుకుందామని పోడు రైతులు ప్రతిన పూనారు. మంగళవారం కారేపల్లి మండలం కోమట్లగూడెం, కారేపల్లి, గాదెపాడు గ్రామాల్లోని పోడు చేలలో పచారం నిర్వహించారు. పోడు చేలలో పనులు చేస్తున్న పోడు రైతులు, కూలీలను కలిసి ఓట్లను అభ్యర్ధించారు.మా పోడు కోసం పోరాడి సాధించి పెట్టినసీపీఎంను వైరా నియోజవర్గంలో గెలిపించుకుంటామని వాగ్ధానం చేశారు. ఈసందర్బంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు మెరుగు రమణ మాట్లాడుతూ పోడు సాగు దారులపై ప్రభుత్వ నిర్భంధాలు తొలగాలంటే సీపీఎంకు పట్టం కట్టాలని కోరారు. కారేపల్లిలో నిర్వహించిన ప్రచారంలో జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు పాల్గని మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పోడు పోరాటం చరిత్రాత్మకమైనదన్నారు. కారేపల్లి పోడు పోరాటం రాష్ట్రంలో పోడు పోరాటాలకు స్పూర్తి నింపిందన్నారు. పేద సాగు పోడుపై నిర్భాంధాలు లేకుండా ఉండాలంటే భూక్యా వీరభద్రం ను సుత్తి కొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపుంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, కే.ఉమావతి, కేసగాని రాంమ్మూర్తి, ముండ్ల ఏకాంబరం, పాసిన్ని నాగేశ్వరరావు, ఇల్లంగి పిచ్చయ్య, ఈసాల వెంకటేశ్వర్లు, భూక్యా లక్ష్మన్, ఎండీ ఇస్మాయిల్, కేసగాని ఉపేందర్, తుపాకుల దర్గులు, మురళి, సుజాత, రంజిత్, లక్ష్మి, సూర్యనారాయణ, సుజాత, పద్మ, జగ్గమ్మ, జ్యోతి, తొగరు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 15 డివిజన్ లో భట్టి గెలుపుకై ఇంటింటి ప్రచారం



**మధిర,నవంబర్21 (మనం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ పొత్తులో భాగంగా టిడిపి ,సీపీఐ, పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క అధిక మెజారిటీతో గెలుపొందాలని, మధిర మున్సిపాలిటీ పరిధిలోని ₹టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగాహనుమంతరావు,టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, 15 డివిజన్అధ్యక్షుడు కోన ధని కుమార్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు లో వర్తక సంఘం వద్ద బాణసంచాలు కాల్చి, భట్టి విక్రమార్కుని గెలిపిద్దాం అని పెద్ద ఎత్తున నినాదాలతో ప్రచారంప్రారంభించారు.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి గెలుపుకై కృషి చేద్దామని అందుకే ప్రతి టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, కార్యకర్త నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ,ధార బాలరాజ్, శ్రీహరి, చెరుకూరి కృష్ణారావుమరియుటిడిపి నాయకులు,కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ కు బుద్ధుందా...!

... ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి
... కాంగ్రెస్ కావాలి, కరెంటు కావాలి
... కేసీఆర్ నే వద్దంటున్న ప్రజలు
... ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్
... కాంగ్రెస్‌వి గ్యారెంటీ మాటలు- కేసీఆర్ వి గాలి మాటలు
... సీఎం కేసీఆర్ పై భట్టి విక్రమార్క ఫైర్



**ముదిగొండ, నవంబర్ 21(మనం న్యూస్):** ఇందిరమ్మ పాలనలో ఆకలి చావులు ఉన్నాయని అనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు బుద్ధుందా అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. 'ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గంధసిరి, బాణాపురం తండా, బాణాపురం, పెద్ద మండవ, వల్లభి, మల్లారం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాణాపురం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు (సీఎం కేసీఆర్ అన్న కుమార్తె) కల్వకుంట్ల రమ్యారావ్ హాజరై మద్దతు ప్రకటించారు. ముదిగొండ మండలంలో అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తెలుగుదేశం, సిపిఐ, వైఎస్ఆర్టిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగ్ లో భట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే అందరికీ పని కల్పించి తిండి పెట్టిన రాజ్యమన్నారు. పేదలకు ఇండ్లు కట్టించిందని, పేదలంద రికీ చదువు చెప్పించిందని, బాంచన్ దొర అన్న సంస్కృతికి బొందపెట్టి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించి ప్రజలు తలెత్తుకొని ఆత్మగౌరవంతో జీవించేలా హక్కులు ఇచ్చిన రాజ్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు రేషన్ కార్డులు అందాయన్నారు. భూసంస్కరణలు తీసుకువచ్చి పేదలకు భూముల పంపిణీ జరిగిందన్నారు. వందరోజుల ఉపాధి అందరికీ మెరుగైన వైద్యం, గరీబి హటావో నినాదంతో దేశంలో ఉన్న ప్రజలందరికీ కూడా నీడ అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యానిదన్నారు. ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం గురించి తెలుసుకోకుండా పిచ్చివాడిలా కేసీఆర్ మాట్లాడాడని దుయ్యబట్టారు. ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కారు చీకట్లే అంటున్న ఈ ముఖ్యమంత్రికి సోయి ఉన్నదా..? నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో ఉత్పత్తి అవుతున్న కరెంటును తాను ఇస్తున్నట్టు గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో కొత్తగా ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారు ఎంత కరెంటును ఉత్పత్తి చేశారు అని సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. 'కాంగ్రెస్ ఉంటేనే కరెంటు వచ్చిందని, కాంగ్రెస్ కావాలి. కరెంటు కావాలి. కేసీఆర్ నే ఇప్పుడు ప్రజలు వద్దని అంటున్నారని' తెలిపారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు. నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్కటి ప్రజలకు దక్కలేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల నిర్మాణం పేరిట ప్రజల సంపదను కొల్లగొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా కృష్ణా, గోదావరి నదుల నుంచి చుక్క నీరు అదనంగా పొలాలకు పారించలేదని విమర్శించారు. గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు ఇవ్వాల్సి వస్తుందనీ, కావాలనే పేపర్ లీక్ లు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం దక్కకుండా అడ్డుగా ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచుదాం, దంచుదాం, దించుదాం, ప్రజల సంపద ప్రజలకు పంచుదామన్నారు.

## తనయుడి గెలుపు కోసం తల్లి ప్రచారం



**మధిర,నవంబర్21(మనం న్యూస్):** ఈనెల 30వ తారీఖున జరగనున్న శాసనసభ ఎన్నికలలో మధిర నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ తల్లి వెంకటమ్మ భార్య సునీత పార్టీ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంతో పాటు మీనవోలు తదితర గ్రామాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే భాస్కర్ ని గెలిపించాలని గడప గడప కు ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన తమ అమూల్యమైన ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు రాములు, మండల కమిటీ నాయకులు రామిశెట్టి సురేష్, షేక్ నాగుల మీ రా కుర్ర వెంకటరామయ్య, అంకాలరావు, హుస్సేన్ రావు, మహిళలు పాల్గొన్నారు.

## రాజుపేట ముద్దుబిడ్డ వైపే 60 లంబాడి కుటుంబాలు

### కందాల దీపికమ్మ సమక్షంలో శపథం బూనిన తండావాసులు



**కూసుమంచి ,నవంబర్ 21(మనం న్యూస్) :** కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో గల తండావాసులు 60 కుటుంబాల వారు ,రాజుపేట గ్రామ పంచాయితీ లో 60 లంబాడీ కుటుంబాలు స్వచ్ఛందంగా మా స్థానిక అభ్యర్థి అయిన రాజుపేట ముద్దుబిడ్డ ,ప్రజా సేవకుడు ,ప్రజా బాంధవుడు, పేదల పెన్నిధి కందాల ఉపేందర్ రెడ్డికి మద్దతు తెలిపారు. కందాల దీపికమ్మ సమక్షంలో శపథం చేశారు. ఈ నెల 30వ తారీఖు నాడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో, తండాలో గల అన్ని కుటుంబాల వారం ఏకతాటి పైన కందాలు ఉపేందర్ రెడ్డి కారు గుర్తుపై మా అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. రాజుపేట తండ గురించి కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాలను, తప్పుడు వార్తలను నమ్మవద్దని, ఈ సందర్భంగా తండావాసులు ముక్తకంఠంతో తెలిపారు. మాజి సర్పంచ్, ధరావత్ వెంకటరామ్,బానోత్ రవీంద్ర నాయక్,బానోత్ మహేశ్,కొర్ర బాలాజీ,బి.ఉపేందర్ ,గోరియా,కొర్ర గోరీ భాయ్,బానోత్ సీటేరం, తేజావత్. నాగులు, మల్లికార్జున్, వెంకన్న,భూక్య టిక్యా,ధారవత్ అజయ్ కుమార్ ,సాయి ,కాపూర్యా,నాగులు,భూక్య మంగ్యా,వెంకటేష్ సైదులు,తధితరులు ఇంటింటి ప్రచారాలు ,ఇంటింటికి బొట్టు పెట్టే కార్యక్రమంలో ,గుర్తులు చూపెట్టే కార్యక్రమంలో, కందాల దీపికతో పాటుగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దొరలను గద్దె దింపాల్సిందే

- పొంగులేటి, తుమ్మల, కూనంనేని
- ఆరు గ్యారెంటీలతో సకల జన సంక్షేమం
- నిస్వార్థ పరుడు కూనంనేని గెలిపించండి
- సిపిఐ గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- సిపిఐ, కాంగ్రెస్ భారీ రోడ్డు షోకు పోటెత్తిన జనం



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 21 (మనంప్రతినిధి):** దొరలను గద్దె దింపాల్సిందేనని, ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని సకల జనులకు సంక్షేమ ఫలాలు అందనున్నాయని కాంగ్రెస్, సిపిఐ నాయకులు తుమ్మల , పొంగులేటి, కూనంనేని తెలిపారు. రైతుకు గిట్టుబాటు, మహిళలకు సంక్షేమం, యువతకు ఉపాధి కాంగ్రెస్ మిత్ర పక్షాల గెలుపుతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు. కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కూనంనేని మంగళవారం పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్ లో భారీ రోడ్డు షో నిర్వహించారు. రోడ్డు షోకు భారీగా జనం తరలి వచ్చారు. ప్రధాన వీధులు జన సంద్రాన్ని తలపించాయి. ఈ -సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రధానమైన ఆరు హామీలను నెరవేరుస్తామని ఆయన తెలిపారు. ప్రతి మహిళ ఖాతాలో ప్రతి నెల రూ. 2,500 జమ చేస్తామని, ప్రతి మహిళకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతు భరోసా పేరుతో రూ. 15వేల పెట్టుబడి సాయం అందించడంతో పాటు కౌలు రైతులకు రూ. 12వేలు అందిస్తామని తెలిపారు. ధాన్యం గిట్టుబాటు ధరకు రూ.500 అదనంగా కలిపి ఇస్తామని పొంగులేటి -తెలిపారు. కాంగ్రెస్, సిపిఐ మిత్ర పక్షాలుగా పోటీ చేస్తున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఇక్కడ కూనంనేని గెలిపించాలన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఇప్పుడు వేరు కాదని సాంబశివరావు, తుమ్మల, నేను ముగ్గురం -ఒక్కటేనని పార్టీ నిర్ణయాలు గెలుపు కోసం మూడు చోట్ల పోటీ చేస్తున్నామని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ గెలవాలంటే కొత్తగూడెం నియోజక వర్గంలో కంకి కొడవలి గుర్తుకు ఓటేయాలని పొంగులేటి సూచించారు. తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనకు అంతం పలకాలన్నారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం మొత్తంసశ్యశ్యామలం కానుందని సీతారామ పూర్తి చేసుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరారు. 118 నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ ఓట్లు వేస్తుందని ఇక్కడ కూడా కంకి కొడవలి గుర్తుకు ఓటు -వేస్తే చేతి గుర్తుకు వేసినట్లేనని తుమ్మల తెలిపారు. సాంబశివరావు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నిస్వార్థ పరుడని నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న వ్యక్తి అన్నారు. అధికార పక్షానికి ఓటేస్తే అది దొరల గడికి చేరుతుందని కంకి కొడవలికి ఓటేస్తే అవి హస్తం గుర్తుకు పడినట్లేనని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. అభ్యర్థి కూనంనేని మాట్లాడుతూ నిస్వార్థంగా ఈ ప్రాంతాభివృద్ధికి కృషి చేశానన్నారు. కాంగ్రెస్, సిపిఐ గెలుపు ఈ రాష్ట్రంలో ఒక గొప్ప మలుపుకు కారణం అవుతుందని ప్రతి ఇంటికి సంక్షేమం చేరుతుందన్నారు. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపించి తద్వారా కాంగ్రెస్ అధికారంలో వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. కొత్తగూడెంలో కూనంనేని గెలుపు కాంగ్రెస్ గెలుపుగా భావించాలని ఆయన -విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టిజెఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడిన మహిళ మృతి



**ఆళ్లపల్లి, నవంబర్ 21 (మనం న్యూస్):** ప్రమాదవశాత్తు ద్విచక్రవాహన పైనుంచి కిందపడి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తునికి బండల గ్రామానికి చెందిన మోకాళ్ళ చంద్రయ్య, భార్య మోకాళ్ళ అనూష (30) అనంతోగు, కాచనపల్లి మార్గమధ్యలో అడవిలో అడవి మార్గంలో ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలు అవగా వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచ్చారు అక్కడ వైద్యులు చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కి 108లో తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆమెను పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనూష మృతి పట్ల కుటుంబ సభ్యులు పిల్లలు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

# ఖమ్మం అభివృద్ధిని చూసి ఓటెయ్యండి...

## కార్పొరేటర్లను బంధువుల్లాగా చూసుకున్నా.. కేసీఆర్‌తనే ముస్లింల అభివృద్ధి ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, నవంబర్ 21(మనం న్యూస్):** ఖమ్మం నగరం 41వ డివిజన్ నందు తుమ్మలగడ్డ లోని హనుమాన్ గుడి పక్కన మైనార్టీ నాయకులు మెహబూబ్ అలీ, అక్బర్, మక్బూల్, వాజీద్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కువూర్ పాల్గొని ప్రసంగించారు. ప్రతి డివిజన్ కు చెందిన ప్రతి ఒక్కరి పేరు నేను పలకగలను, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల పలకగలరా..ఎన్నికలు రాగానే ఎంతో మంది వచ్చి గజకర్ణ, గోకర్ణ విద్యలు ప్రదర్తిస్తారు. 5 ఏళ్లు మనం ఉన్నామా లేమా అని పట్టించుకోని వ్యక్తి ఈ 20 రోజులు వచ్చి నటిస్తున్నారు. ఎన్నో పార్టీలు, నాయకులు వస్తుంటారని, వచ్చారు నటన ప్రదర్శిస్తున్నారు..ప్రజలు మెదడు చల్లగా పెట్టుకుని ఆలోచించాలి అని ప్రజలకు సూచించారు. నేను మంత్రి అయిన తర్వాత.. మంత్రి అవ్వకముందు ఖమ్మం అభివృద్ధి చెందిందా లేదా అన్నది ప్రజలు గమనించాలి. నేను ఖమ్మం నియోజకవర్గం మొత్తం ప్రతి గల్లీ సైకిల్ పై తిరిగాను. ఇక్కడ ఏముంది.. ఏక్కడ ఎం చేయాలో నాకు తెలుసు. ఒకసారి కర్నాటి కృష్ణ పెట్టిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో కాలువలు కూడా శుభ్రం చేశాను. వేరే వ్యక్తులూ అయితే అంతలా పని చేయగలరా.. వారి అహం ఎంతలా ఉంటుందో మీకు తెలుసు. నేను మంత్రి పదవిని ఒక హోదాగా ఎప్పుడు భావించలేదు. నాకు పదవి వేస్తే ఖమ్మం ప్రజలకు అలంకారం.. తుమ్మలకు పదవి ఇస్తే అహంకారం అవుతుందన్నారు. కార్పొరేటర్లును నేను సొంత బంధువుల వలె భావించా. కార్పొరేటర్లు ను నేను గుండెల్లో పెట్టుకుని చూశాను, కొందరు తమ స్వార్థం కోసం, ప్యాకేజ్ లు తీసుకుని పార్టీ వీడారు. ఈ దేశాన్ని 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ హయాంలో కనీసం నీరు కూడా అందని పరిస్థితి.కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో మంత్రిగా ఉన్న వ్యక్తి, వెన్నుపోటు కు బ్రాండ్ అంబాసిడర్ ఇప్పుడు నాపై పోటీ చేస్తున్నారు. ఖమ్మం ప్రజలు కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లేందుకు కనీసం ఖమ్మంలో పార్క్ కూడా లేని పరిస్థితి.. కానీ నేడు ఎన్ని పార్కులు ఉన్నాయో చూడండి.. ఇప్పుడు నేను చేసిన అభివృద్ధిని తానే చేసుకున్నట్లు చేపుకుంటున్నారు. ఖమ్మంలో సిటీ బస్ లు తిరుగుతున్నాయి.. అంటే ఖమ్మం ఎలా అభివృద్ధి చెందిందో అర్థమవుతుంది. ముస్లిం మహిళలు అంతా ఆలోచించండి, తమకు అన్ని సంక్షేమ పథకాలు అందించింది అర్దం చేసుకుని ఓట్ వేయండి. ఇంట్లో పెళ్లి అయితే ఇంటింటికీ తిరిగి షాది ముబారక్ చెక్ లు అందించిన నేను కావాలా, అటు వైపు ఉన్న పాత అభ్యర్థి కావాలా నిర్ణయించుకోండి. మీరంతా ఓట్ వేసి నన్ను గెలిపిస్తే, ఖమ్మం అభివృద్ధి జరుగుతూనే ఉంటుంది. నేను భూమి పుత్రుడిని నాకు ఖమ్మం నగరంలో ఉన్న ప్రతి గల్లీ తెలుసు. కరోనా సమయంలో నేను ప్రజల్లో ఉంటూ, కరోనా వచ్చినా ప్రజలకు సేవలు అందించా.ఆ రోజున లాక్ డౌన్ సమయంలో కాంగ్రెస్ వాళ్ళు కనీసం ఒక్క కాకరకాయ కూడా పంచలేదు.అజయ్ అన్న ద్వారా ముస్లింలకు తోఫా అందుతుంది.కాంగ్రెస్ పార్టీ కారణంగా ముస్లింలకు నష్టం జరిగింది తప్పా, లాభం జరగలేదు. కేసీఅర్ గారు వచ్చాక మూసిం సమాజం కు ఉన్నత స్థానం గౌరవం కల్పించింది కేసీఅర్. ముస్లింల ఓట్లను దోచుకుంది కాంగ్రెస్ పార్టీ. మనకు ఇంత పెద్ద థ్రెట్ ఉన్న బీజేపీ మతతత్వ పార్టీ రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీనే. 76 ఏళ్ల చరిత్రలో నీటి కోసం బిందెలు పట్టుకుని వెళ్ళేవారు, కానీ సీఎం కెసిఆర్ వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి నల్లా వచ్చింది. నేను ఇక్కడే పుట్టాను, ఇక్కడే చదువుకున్నాను, ఇక్కడే ఉంటాను. ఈ 5 ఏళ్లలో 2500 డబుల్ బెడ్రూం ఇళ్ళ పంపిణీ చేశాను, మళ్ళీ గెలిస్తే పేదలకు 10 వేల ఇళ్లు నిర్మించి ఇస్తాను. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కెసిఆర్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తారు. కేసిఆర్ హామీ ఇచ్చాడా దానికి ఒక విలువ ఉంటుంది. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ఎన్నో స్కాం లు చేసింది అందుకే కాంగ్రెస్ ను స్కాంగ్రేస్ అనేది. నేను ఎప్పుడైనా ఎక్కడైనా మాట్లాడేప్పుడు హజాన్ వినీపిస్తే మాట్లాడటం ఆపెస్త, కానీ అవతలి వ్యక్తికి హాజాన్ అంటే ఏంటో తెలీదు. మన పిల్లల భవిష్యత్ ఆలోచించని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓట్ వేయాలి ఆలోచించండి, నేను మీ మధ్యలో ఉంటాను కాబట్టి నాకు అజయ్ ఖాన్ అనే బిరుదు ఇచ్చారు. ఖమ్మం నగరాన్ని ఇంకా ముందుకు తీసుకుని వెళ్తాను. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఒకటో నెంబర్ పై ఓట్ వేసి నన్ను గెలిపించండి. కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి పరిగల వేంకటేశ్వర రావు(చిన్ని), ఏడ్లపాటి నవీన్ కుమార్, స్వామి, లింగాల రవి కుమార్, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, అఱ చైర్మన్ దొరెపల్లి శ్వేత, ఖమర్, అమరగాని వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మక్బూల్, షౌకత్ అలీ, యలాద్రి, రెగళ్ళ కొండల్, అప్పారావు, స్వామి, వేమన్, చంటి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బిసి సంక్షేమ సంఘం మద్దతు



**ఖమ్మం, నవంబర్ 21(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా బిసి సంక్షేమ సంఘం ముఖ్యకార్యకర్తల సమవేశం మంగళవారం ఖమ్మం లో జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా బిసి సంక్షేమ సంఘం పది నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తల సమవేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో కెసిఆర్ బిసిల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, ఓటుబ్యాంకు రాజకీయాలకే వాడుకున్నారని, రాజకీయ ప్రాధాన్యత లేకుండా చేశారని, బిసి బిడ్డలను విద్య నుంచి దూరం చేసే విధానాలు అవలంబించారని పేర్కొన్నారు. కష్టపడి చదువుకొన్న బిసి బిడ్డలు ఎందరో ఉద్యోగ నియామకాలు లేక, పెళ్ళిలు కాక కుటుంబానికి భారం కాలేక పుట్టిన ఊరికి దూరంగా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మన భవిష్యత్తు బాగుపడాలంటే తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ తమ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేయటమే కాకుండ పది నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తిని మధు గౌడ్, జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు గునగంటి వీరన్న, అరెంపుల లక్ష్మణ్, టి.రవి, డి.తేజ, శ్రావణ్, ఏ.బాను, శ్రీనివాసు,రాజేందర్, నాగేశ్వరావు, విరేశ్వరావు, సోమశేఖర్, రాజశేఖర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థిని అసెంబ్లీకి పంపించండి

**–విద్యావంతుడు మిరియాల రామకృష్ణ కు అవకాశం కల్పించండి**
**–విలేకరుల సమావేశంలో బీజేపీ, జనసేన, ఎమ్మార్పీఎస్ లీడర్ల వెల్లడి**



**ఖమ్మం, నవంబర్ 21(మనం న్యూస్):** 1956 నుంచి ఖమ్మం అసెంబ్లీ స్థానం లో ఇప్పటి వరకు ఒక్కరు కూడా బీసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా వెళ్లలేదని, విద్యావంతుడు బీజేపీ, ఎమ్మార్పీఎస్ లు బలపరిచిన జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల రామకృష్ణ ను ప్రజలు గెలిపించాలని రామ్ తాలూరి, ప్రముఖ సినీ నటుడు సాగర్ కోరారు. ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ హోటల్ లో మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ తో పాటుగా తూరుగంటి అంజయ్య మాదిగ మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ల పరిపాలను ప్రజలు చూశారు. యువకుడు బిసి సామాజిక వర్గానికి చెందిన జనసేన పార్టీ అభ్యర్థి మిరియాల రామకృష్ణ కు అవకాశం ఇవ్వాలని కోరారు. బిసి వ్యక్తిని రాష్ట్ర సీఎంగా ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడీ కి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ హామీలు అమలు కానివని విమర్శించారు. బిజెపి ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో నిజాయితీ, నిబద్ధతతో కుడినదని స్పష్టం చేశారు. మాదిగ రిజర్వేషన్ ను,ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను నిండా ముంచిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళితుడిని సీఎం చేస్తానని,మూడెకరాల భూమిస్తానని మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ పువ్వాడ,తుమ్మల ను కాకుండా మూడవ ప్రత్యామ్నాయం గా పోటీ చేస్తున్న, తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఖమ్మం కు ఒక్కపరిశ్రమ ను తీసుకొచ్చి వంద మందికి ఉపాధి కల్పించిన పరిస్థితి లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్పొరేటర్ లు రౌడీలు లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.వాళ్ళను గెలిపిస్తే,అదే రౌడీయిజం పునరావృతం అవుతోందని తెలిపారు. పువ్వాడ,తుమ్మల అనే వారు వేరు కాదు. ఇద్దరు ఒక్కటేనని మిరియాల స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి యువ రక్తం రావాల్సి ఉందా..లేదని ప్రశ్నించారు.సామాన్య,మధ్య తరగతికి చెందిన నన్ను జాతీయ కూటమికి అభ్యర్థిగా ఎంపికయిన అంటే వారికంటే నేను బలవంతుడినని మిరియాల రామకృష్ణ చెప్పారు.మీ ఇంట్లో బిడ్డగా నన్ను ఆదరించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ, జనసేమ,ఎమ్మార్పీఎస్ లీడర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం



**ఖమ్మం, నవంబర్ 21(మనం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఉద్యోగి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండి ఉద్యోగుల తరఫున, కార్మికుల తరుపున పోరాడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ లోన్లు కూడా సాంక్షన్ చేయలేని పరిస్థితి దాపురించిందని తెలిపారు. జీతాలు టైంకి ఇయ్యలేని పరిస్థితులను కూడా టిఆర్ఎస్ ప్రభుత్వంలో చూసామని ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఇలాంటి ప్రజావ్యతిరేక పార్టీకి బ్యాలెట్ ఓటుతో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు

## శ్రీ చైతన్య పాఠశాలలో ట్రాఫిక్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్




**ణుగూరు, నవంబర్ 21 (మనం న్యూస్) :** మంగళవారం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం ను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు రోడ్డుపైన హెల్మెట్ లేకుండా సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులను ఆపి పుష్పగుచ్ఛం ఇచ్చి మీ కుటుంబాలు మీకోసం ఎదురు చూస్తున్నాయని భార్యా పిల్లలు మీ మీద ఆధారపడి ఉన్నారని మీరు ఎలిమెంట్ అండ్ సీట్ బెల్ట్ ను ధరించాలని వినయపూర్వకంగా వేడుకొన్నారు రోడ్లమీద అతివేకంగా వెళ్లకూడదని జీబ్రా క్రాసింగ్ ఉన్నచోట రోడ్డు దాటాలని రోడ్డు దాటే సమయంలో వాహనాలను గమనించాలని అతివేగము పనికిరాదని రోడ్డుపైన ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లల్లో చిన్ననాటి నుండి ట్రాఫిక్ రూల్స్ ను పాటించేలా అవగాహన కలిగించాలని తద్వారా వారు పెరిగి పెద్దవారైన తర్వాత వారు సరియైన ట్రాఫిక్ రూల్స్ ప్రకారం ప్రయాణం సాగిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఎర్ర మట్టి తోలకం



**అన్నపురెడ్డిపల్లి, (మనం న్యూస్ ) నవంబర్ 21:** అటవీ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఓఎఫ్ఆర్ (రిఖగ్నేషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్)భూమిలో యుదేచ్ఛగా ఎర్రమట్టి తోలకం సోమవారం చేపట్టారు కొందరు అక్రమార్కులు. మండలంలోని పెంట్లం గ్రామ పంచాయతీ పరిధిలోని పోడుభూమిలో జెసిబి తో ఎర్రమట్టిని తోడేస్తూ టాక్టర్లతో యుదేచ్ఛగా అబ్బుగూడెం గ్రామానికి తరలిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో అటవీ శాఖ అన్నపురెడ్డిపల్లి సెక్షన్ ఆఫీసర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.జెసిబిని స్వాధీనంలోకి తీసుకొని రేంజర్ కార్యాలయానికి తరలించారు. ప్రముఖ పత్రిక విలేకర్ మరి కొంతమంది వ్యక్తుల అండతో ఆర్ఓఎఫ్ఆర్ నిబంధనలను తుంగలో తొక్కి పట్టపగలే అటవీశాఖ కళ్ళు కప్పి. మట్టి మాఫియాకు పాల్పడుతూ ధన సంపాదనే ధ్యేయంగా దండుకునే ఘనకార్యానికి పాల్పడినట్లు గ్రామస్తులు కొందరు చర్చించుకుంటున్నారు.ఎర్ర మట్టి తోలకం చేపట్టిన వ్యక్తులపై అటవీశాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ చంద్రుగొండ రేంజ్ అధికారి(రేంజర్) తెలియజేశారు. మట్టి మాఫియాను అడ్డుకున్న వారిలో అటవీశాఖ సెక్షన్ అధికారి నాగరాజు. అటవీ శాఖ బీట్ అధికారి అచ్చయ్య. సిబ్బంది మురళీ కృష్ణ. ప్రసాద్ ఉన్నారు.



## అభివృద్ధి పనులను వివరిస్తూ జలగం ఓట్ల అభ్యర్ధన

**పాల్వంచ టౌన్, నవంబర్ 21 (మనం న్యూస్) :** సింహం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని .కొమ్మవరపు ఆదాము ప్రజలకు వివరిస్తున్నారు. మంగళవారం. ఐదవ వార్డు. 67 68 69 బూతు ప్రాంతాలైన గాంధీనగర్ శ్రీనగర్ కాలనీ సింహం గుర్తుకి ఓట్లు చేయాలని అభ్యర్థిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే గా చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో ప్రజలకు నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు కృషి చేస్తారని తెలిపారు. తరతరాలకు గుర్తుండే విధంగా జలగం వెంగళరావు సేవలు ప్రజలందరికి తెలుసని అదే బాటలో వెంగళరావు కుమారుడు జలగం వెంకటరావు పనిచేస్తారని వెంకట్రావు ప్రజలకు అందుబాటులో ఉండడు అనేది కొంతమంది బూటకు మాటలు చెబుతున్నారని అవి ప్రజలు నమ్మొద్దని ప్రజా సమస్యల పైన అభివృద్ధి పట్ల నిబద్ధత పనిచేస్తారని చెబుతూ ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో. చింతలచెరువు ఏడుకొండలు దున్నపోతుల రాజు. గోడ్లశ్యామ్. బానోతు నాగేశ్వరావు. బండ మల్లయ్య. చింతలచెరువు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికో పథకమే నన్ను గెలిపిస్తుంది

- బిఆర్ఎస్ ఎంఎల్ఎ అభ్యర్థి వనమా
- మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి వనమాకు ప్రజలు బ్రహ్మరథం





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 21 (మనం ప్రతినిధి) :** సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రతి ఇంటికో పథకమే తిరిగి నన్ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లాల్ తండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీ తండా, గట్టుమళ్ల, మున్యా తండా, దుడియా తండా, పెద్దతండ,రేగళ్ల ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో ప్రతి కుటుంబానికి ఒక పథకం అందే విధంగా రూపకల్పన చేసి అమలుపరుస్తున్నారని చెప్పారు. ప్రజలు ఈ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారని ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఇంటికో పథకం ద్వారా ప్రజల్లో కేసీఆర్ పై అపార నమ్మకం కలిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై మాటలు చెప్పే నాయకుల నమ్మొద్దు అని ఎన్నికల్లో తప్పనిసరిగా వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితరపించే తనలాంటి వాళ్ళని ఆదరించాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చి పోయే వాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని నాలుగు దశాబ్దాలుగా ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఇప్పటివరకు ఎవరికైనా అందని సంక్షేమ పథకాల విషయంలో తన వంతు కృషి చేసి అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 4,000 మందికి పైగా పోడు పట్టాలను అందించిన ఘనత తనదేనని, పోడుపట్టాలు పొందిన రైతులు ప్రస్తుతం రైతుబంధు పథకాన్ని సైతం పొందుతున్నారని ఇది కేసీఆర్ కృషి ఫలితమేనని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందరికీ పోడు పట్టాలను అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట ప్రచారంలో ఎడవల్లి కృష్ణ, జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు,ఎంపీపీ భూక్య సోనా,ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు ఉన్నారు.

# డబ్బు సంచులతో గెలవాలనుకునే వారికి బుద్ధి చెప్పండి

భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కాంక్షించేవారు సిపిఐఎం కి ఓటు వేయాలి

మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు పిలుపు



**భద్రాచలం, నవంబర్ 21 (మనం న్యూస్) :** భద్రాచలం ముక్కలుగా చేసి పోలవరానికి బలి చేసే కుట్రలు పన్నిన కాంగ్రెస్, టిఆర్ఎస్ ,బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పి భద్రాచల నియోజకవర్గ ఓటర్లను డబ్బు సంచులతో కొనలేరన్న నిజాన్ని ప్రపంచానికి తెలిసేలాగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భద్రాచల నియోజకవర్గ చైతన్యాన్ని చాటాలని మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు పిలుపునిచ్చారు. సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య భద్రాచలం పట్టణంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని మీడియం బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పోలవరం ముప్పు పేరుతో నాలుగు మండలాలు జిల్లాలు విభజన పేరుతో రెండుమానాలు భద్రాచలం నియోజకవర్గం నుండి దూరం చేసి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు నియోజవర్గానికి తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు. ఎన్నికలలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల కంటే సిపిఎం అభ్యర్థికే గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అన్ని సర్వేలు చెబుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం నియోజవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన అభివృద్ధిని పరుగులు పెట్టి చేయాలంటే, అది ఒక సిపిఎంతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఇప్పటిదాకా భద్రాచల నియోజకవర్గ చరిత్రలో ఎంపీలు ఎమ్మెల్యేలుగా పనిచేసిన ప్రజాప్రతినిధుల చరిత్రలు చూసి ఈ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ ఎంపీ మాలోత్ కవిత కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరయ్యలు భద్రాచల నియోజకవర్గంలో డబ్బు సంపాదన కోసమే రాజకీయాలు చేస్తున్నారని అటువంటి వారికి ఈ నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు లేదని ఏ స్వార్థం లేకుండా చిన్న వయసునుండే ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న నవ యువకుడు కారం పుల్లయ్య కు ఓటు వేసి నిజాయితీ నిస్వార్థ రాజకీయాలను బతికించాలని కోరారు.

**నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా**

**ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య**

ఐదు సంవత్సరాలుగా అభివృద్ధిలో నిలిచిపోయిన భద్రాచలం నియోజకవర్గం పనిచేస్తానని సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య హామీ ఇచ్చారు.పట్టణంలో 200 పడకల ఆసుపత్రి ఉన్న వైద్య సిబ్బంది లేక ఏజెన్సీలో అనేకమంది ప్రాణాలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచాక మొదటి ప్రాధాన్యత విద్య వైద్యానికే కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు లను తక్షణమే భర్తీ చేసేలాగా కృషి చేస్తానని అన్నారు. భద్రాచల పట్టణ ముంపు సమస్య పరిష్కారం కోసం కరకట్ట ఎత్తు పొడవు పెంచడం కోసం అసెంబ్లీలో ఆందోళనకు దిగి భద్రాచల సమస్యను అసెంబ్లీలో వినిపిస్తానని హామీ ఇచ్చారు. సిపిఐ ఎం ఎంపీ లతో కలిసి ఐదు పంచాయతీలను భద్రాచలంలో తీసుకొచ్చేందుకు పోరాటాన్ని ఉధృతం చేస్తానని ఈ పోరాటంలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి కచ్చితంగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలంలో సీపీఐఎం గెలుపు ఖాయం అయిపోయిందని భద్రాచలం నుండి వాజేడు వరకు ప్రతి గ్రామంలో ఎర్రజెండా రెపరెపలాడుతుందని ఇది చూసి కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు డబ్బు సంచులతో దిగుతున్నారని అన్నారు. భద్రాచలం ప్రజల చైతన్యాన్ని బూర్జువ రాజకీయ పార్టీలు డబ్బుతో కొనలేవని ప్రజా పోరాటాలకే ఈ ప్రాంత ప్రజలు పట్టం కడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరస సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, నాదెండ్ల లీలావతి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు డి లక్ష్మి, ఉస్తెల జ్యోతి, లక్ష్మీకాంత్ ,జీవనజ్యోతి, తోపాటు వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.. పట్టణంలో ఇంటింటి ప్రచారానికి వెళుతున్న కారం పుల్లయ్యకు ప్రజలు అడుగడుగున పూలమాలలతో సత్కరించి హారతులతో ఆహ్వాన పలుకుతూ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు.

# భద్రాద్రిలో కాంగ్రెస్ నేతలకు బ్రహ్మరథం..

- అభిమానులతో పోటెత్తిన భద్రగిరి కాంగ్రెస్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ భారీ సక్సెస్
- భద్రాద్రి అభివృద్ధికి మళ్ళీ కంకణ బద్ధులవుతాం : మాజీ మంత్రి తుమ్మల
- రామున్నే మోసం చేసిన కెసిఆర్ : మాజీ ఎంపీ పొంగులేటి
- పొదెంకు ఓటేసి భద్రాద్రిని కాపాడుకుందాం : మాజీ ఎమ్మెల్సీ బాలసాని
- రానుంది కాంగ్రెస్ ప్రభుత్వమే : భద్రాచలం ఎమ్మెల్యే పొదెం



**భద్రాచలం, నవంబర్ 21 ( మనం న్యూస్) :** భద్రాచలం మంగళవారం పుణ్యక్షేత్రంలో పర్యటించిన కాంగ్రెస్ నేతలకు పట్టణ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అశేషంగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో భద్రగిరి పోటెత్తింది. పట్నంలోని కూరగాయల సెంటర్లో నిర్వహించిన కాంగ్రెస్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ భారీ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో... మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం మళ్లీ అభివృద్ధి చేసే బాధ్యత తాము స్వీకరిస్తున్నామని తెలిపారు. భద్రాచలం కు తనకు ఎంతో విడదీరాని సంబంధం ఉందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ తనను ఈ గడ్డమీదికి తీసుకొచ్చారని, ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో 40 ఏళ్ల పాటు రాజకీయ రంగంలో ఉన్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో భద్రాచలం గుడి అభివృద్ధి జరిగిందన్నారు. మిధుల స్టేడియంకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భద్రాచలం ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి వాటర్ ట్యాంకుల నిర్మాణం చేశామన్నారు. టిడిపి హయాంలో కరకట్ట నిర్మాణం జరిగిందన్నారు. ఆనాడు తలపెట్టిన జాతీయ రహదారి విజయవాడ - జగదల్పూర్ వయా భద్రాచలం ఏర్పాటుకు నోచుకుంది అన్నారు. భద్రాచలం -ఏటూర్ నాగారం- మహారాష్ట్ర జాతీయ రహదారి నిర్మాణం జరిగిందన్నారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ కు జాతీయ రహదారి త్వరలోనే జరుగుతుందని తెలిపారు. భద్రాచలం వరకు రైలు తీసుకొస్తామని వెల్లడించారు. భద్రాచలంకు ఒకే పంచాయతీ కావాలా...? టెంపుల్ సిటీ కావాలా...? మీ అభిప్రాయం ప్రకారమే అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే మీరు చెప్పింది చేసి చూపిస్తామని వెల్లడించారు. భద్రాచలంలో మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని, ఇల్లే కట్టుకుంటామంటే ఐదు లక్షల రూపాయలు నిధులు ఇస్తామని తెలిపారు. భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య నీతిమంతుడని, ధర్మాత్ముడని, మంచిమనిషి అని అటువంటి వ్యక్తిని మళ్లీ ఈ ప్రాంత ప్రజలు గెలిపించుకోవాలని సూచించారు

**రాముని మోసం చేసిన కేసీఆర్ : పొంగులేటి**

మనుషులను మోసం చేయడమే కాకుండా, విలేకరులను మోసం చేయటమే కాకుండా, చివరికి రామున్ని కూడా సీఎం కేసీఆర్ మోసం చేశారని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కి ఇస్తానన్న రూ.100,1000 కోట్లు ఇవ్వకపోగా ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడలేదని ఆరోపించారు. సాంప్రదాయబద్ధంగా వస్తున్న రామయ్య కళ్యాణానికి సీఎం తెచ్చే తలంబ్రాలు తంతును కూడా విస్మరించటం విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన తొమ్మిది పర్యాయాల్లో భద్రాచలంకు ఒకేసారి శ్రీరామనవమి కి వచ్చాడని భద్రాచలం పుట్టాక బహుశా ఇటువంటి సీఎంను ఎవరు చూడలేదని పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పిన కథలే చెబుతూ, పుక్కేడు పురాణాలు వల్లిస్తూ మళ్లీ మూడోసారి ముందుకు వస్తున్నాడని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం కెసిఆర్ చెంప చెల్లుమనేలా ప్రజలు తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని,76-78 స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం తథ్యమని, డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సీఎం ప్రమాణం చేయనున్నారని పొంగులేటి జోష్యం చెప్పారు. వీరయ్య నీతిమంతుడు, నిజాయితీపరుడని అన్నారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 19 స్థానాల్లో గెలిస్తే, ఇందులో 12 మంది పార్టీని వీడి టీఆర్ఎస్ లోకి వెళితే పొదెం వీరన్న కూడా ఆ పార్టీ రూ.25 నుంచి 30 కోట్లు ఆఫర్ చేస్తే మూడు రంగుల కాంగ్రెస్ జెండాను విడవకుండా అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తని వీరన్న నిరూపించాడని ఈ విషయాన్ని ప్రాంత ప్రజలు గుర్తుంచుకొని రానున్న ఎన్నికల్లో వీరన్నను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కారు డీజిల్ కు డబ్బులు లేకపోయినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకున్న గొప్ప చరిత్ర వీరన్నది అన్నారు. ఇందిరామ్మ రాజ్యం వస్తే ప్రతి నెల ఒకటో తేదీన మహిళలకు రూ.2500 ఖర్చుల నిమిత్తం అకౌంట్లోకి వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం గ్యాస్ ధర 1200 ఉందని, కాంగ్రెస్ హయాంలో రూ. 500 లకే గ్యాస్ బండను ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షలు వరకు వర్తింప చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. నాణ్యమైన సన్న బియ్యం సప్లై ఉంటుందని వెల్లడించారు. ఆడపిల్లల వివాహానికి రూ.1,00,016 రూపాయల తో పాటు, తులం బంగారం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారికి పోడు భూములకు పట్టాలు పూర్తిస్థాయిలో ఇస్తామన్నారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇవన్నీ కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలందరి పైన ఉందని వెల్లడించారు. ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో నిరుద్యోగం తాండవిస్తుంటే, కెసిఆర్ కుటుంబానికి మాత్రం ఆరు ఉద్యోగాలు దొరికాయి అన్నారు. కెసిఆర్ సీఎం, కొడుకు కేటీఆర్ మంత్రి, అల్లుడు హరీష్ రావు మంత్రి, దయాకర్ రావు మంత్రి, కూతురు కవిత ఎమ్మెల్సీ, మేనల్లుడు సంతోష్ ఎంపీ అయ్యారని గుర్తు చేశారు. వీళ్ళ సంక్షేమం కోసమే తప్ప, ప్రజా సంక్షేమం కోసం ఈ తొమ్మిదేళ్ల పాటుపడింది ఏమీ లేదని వెల్లడించారు

**పొదెంకు ఓటేసి భద్రాద్రిని కాపాడుకుందాం : మాజీ ఎమ్మెల్సీ బాలసాని**

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొదెం వీరయ్యను మరొకమారు ఎమ్మెల్యేగా గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడదామని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి రావడం తథ్యమని, భద్రాచలం నియోజకవర్గం ప్రగతి బాటన నడవటం ఖాయమని వెల్లడించారు. ఈ అత్యవసర పరిస్థితుల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భద్రాచల ప్రాంత అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని తెలిపారు. మాయ మాటలతో కాలయాపన చేసింది అన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్ర ప్రగతికి కేసీఆర్ ప్రభుత్వం నిరోధకంగా మారిందన్నారు

**రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే :ఎమ్మెల్యే పొదెం**

కేంద్రంలో, రాష్ట్రంలో ఈసారి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తద్వారా భద్రాచలం ప్రాంత అభివృద్ధి జరిగి తీరుతుందని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే భద్రాచలం ప్రాంత అభివృద్ధిని అడ్డుకుందని వెల్లడించారు. ఈ విషయాలన్నీ స్థానిక ప్రజలకు తెలుసని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తమ బుద్ధి చెప్పటం ఖాయమని పేర్కొన్నారు. తప్పకుండా ప్రజలు తనకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి కాంక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు సతీష్ కుమార్, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్.కె అజీమ్, కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్ కుమార్, సిపిఐ పార్టీ నాయకులు రావులపల్లి రవికుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్, టిడిపి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గుండాల లో వాహనాల తనిఖీ



**గుండాల, నవంబర్ 21 (మనం న్యూస్ ):** నవంబర్ 30 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గుండాల పోలీసులు గుండాల లో వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు .ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ దాసరి మహేష్ మాట్లాడుతూ డబ్బులు ఉంటే దానికి సంబంధించిన ఆధారాలు చూపాలని వాహనదారులకు ఆయన తెలిపారు .చెక్ పోస్ట్ స్కాడ్ ఏ ఈ లెనిన్ ఏవో అశోక్, బాలరాజు పోలీస్ సిబ్బంది వెంకయ్య, పుల్లయ్య ,రాంబాబు పాల్గొన్నారు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండాలలో స్వతంత్ర అభ్యర్థి అలేం కోటి విస్తృత ప్రచారం

**గుండాల, నవంబర్ 21 (మన న్యూస్) :** పినపాక నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అలంకోటి మంగళవారం గుండాల మండల కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. టీవీ రిమోట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మనం న్యూస్ తో అయన మాట్లాడుతూ. ఎన్నికలంటే కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న



తరుణంలో డబ్బు లేని వాడు ప్రజానాయకుడుగా గెలవలేని దుస్థితిలోకి ప్రజాస్వామ్యం దిగ జారేల ఈ నాయకులు చేస్తున్నారు ఓటర్ మహాశయులు ఆలోచించి ప్రజా స్వామ్యాన్ని ధన సామ్యంగా మార్చే ఈ నాయకులను ఎండగట్టండి మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. ఆదరించండి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించిన తెల్లం..

భారీ ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు

ఆదరించండి అభివృద్ధి చేస్తా తెల్లం..



**చర్ల, నవంబర్ 21 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని అటవీ ప్రాంత ఆదివాసి గ్రామాలైన కుర్ణపల్లి,ఎర్రబోరు, బొదనేల్లి,చింతగుప్పా గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు తన గులాబీ సైన్యం తో బైకులపై తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఆదివాసి గ్రామాల ప్రచారంలో భాగంగా సుమారు 300 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెల్లం వెంకట్రావు సమక్షంలో గులాబీ కండువ కప్పుకున్నారు. అంతరం ప్రచారం రథం పై రోడ్ షో నిర్వహిస్తూ ఆర్.కొత్తగూడెం గ్రామంలో వెంకట్రావు మాట్లాడుతూ ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ అని,రైతులకు రైతు బందు, వృద్ధులకు పింఛన్ పెంపుదల వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ దే అని ఇవన్నీ గుర్తుంచుకోని ఆదివాసి ప్రజలు మిగతా అన్ని వర్గాల వారు కారు గుర్తుకే మి అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.నేను మి లోకల్ అభ్యర్థిని మి ప్రాంత వాసిని, మికు తెలిసిన డాక్టర్ నీ, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి మన ప్రాంతాన్ని అభవృద్ధి చేసి చుపుతాను అని అన్నారు. తరువాత బైకు ర్యాలీ ద్వారా చర్ల మండల కేంద్రానికి చేరుకొని బస్ స్టాండ్ నుంచి గణేష్ నగర్ మీదగా బైకులపై భారీగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోయం రాజారావు, కార్యదర్శి లంక రాజు, ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కాపుల కృష్ణ, కాకి అనిల్, ఆలం ఈశ్వర్, బోళ్ళ వినోద్, కాపుల నాగరాజు, అజిజ్ ,దొడ్డి తాతారావు, అరుణ్, పంజా రాజు, బుల్లబ్బాయి, రావుల కిషోర్, అలవాల బాలు, ఆర్ కొత్తగూడెంసర్పంచ్ ముప్పిడి లక్ష్మి, మాజీ జెడ్పిటిసి సోయం కృష్ణవేణి, కేశవపురం సర్పంచ్ కోరం నాగేంద్ర, పోలూరి సుజాత, అమ్మాజీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలలో అభివృద్ధి పరుగులు

అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం

ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి



**ఆళ్ళపల్లి, నవంబరు 21 (మనం న్యూస్) :** మారుమూల ఏజెన్సీ గ్రామాలు అన్ని రకాల అభివృద్ధి చెందుతున్నాయి అంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనతోనే అని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి , పీఏసీఎస్ ఛైర్మన్ గొగ్గెల రామయ్య అన్నారు. మంగళవారం ఆళ్ళపల్లి మండల పరిధిలోని మారుమూల ఏజెన్సీ గ్రామ పంచాయతీ అయిన దొంగతోగు గ్రామానికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, శ్రేణులతో కలిసి ఎంపీపీ, పీఏసీఎస్ ఛైర్మన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నాయనీ దొంగతోగు గ్రామంలో సీసీ రోడ్డు, ప్రధాన చెరువుకు మరమ్మతులు, మిషన్ భగీరథ నీళ్ళు అందిచడం, త్రీఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. బారాస ప్రభుత్వం ఇచ్చిన ట్రైకార్ లోన్లు, కల్యాణ లక్ష్మి, పింఛన్లు, తదితర వాటిని ప్రజలకు గుర్తు చేసి, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు దొంగతోగు గ్రామంలో మరింత మందికి చేరువవుతాయని తెలిపారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బారాస ప్రభుత్వం ఏర్పడ్డాక దొంగతోగు గ్రామానికి ప్రధాన రహదారి సమస్యను తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొంగతోగు సర్పంచ్ ఉప సర్పంచ్ బాయమ్మ, పాపారావు, శంకర్ బాబు, బారాస నాయకులు షేక్ బాబా, కిశోర్ బాబు, ప్రవీణ్, ఖయ్యుం, కృష్ణ, ఆరిఫ్, సాంబశివరావు, సతీష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న

# 268 మంది దివ్యాంగులు వయోవృద్ధులు





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 21 (మనంప్రతినిధి) :** 21 నుండి 22 తేదీలలోగా దివ్యాన్గులు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించగా మంగళవారం వరకు 268 మంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలో 241 మంది దివ్యాన్గులు, 484 మంది 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, 41 మంది అత్యవసర సేవల సిబ్బంది మొత్తం 766 మందికి ఫారం 12 డి ద్వారా హోం ఓటింగ్ కు అవకాశం కల్పించినట్లు చెప్పారు. పినపాకలో 54 మంది దివ్యాన్గులు, వయోవృద్ధులు 54 మందికి, ఇల్లందులో 35 మంది దివ్యాన్గులకు వయోవృద్ధులు 108లకు, కొత్తగూడెంలో 52 మంది దివ్యాన్గులకు, వయోవృద్ధులు 110 మందికి, అశ్వారావుపేటలో 48 మంది దివ్యాన్గులకు, వయోవృద్ధులు 126 మందికి, భద్రాచలంలో 52 మంది దివ్యాన్గులకు, వయోవృద్ధులు 86 మందికి, 41 మంది అత్యవసర సేవల సిబ్బందికి హోం ఓటింగ్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు ఆమె చెప్పారు. వీరందరికీ ఈ నెల 21 నుండి 22వ తేదీల్లో ఎన్నికల సంగం నియమాల మేరకు ఇంటింటికీ వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా పటిష్ట బందోబస్తు, వీడియో గ్రఫీ నడుమ ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకునున్నట్లు చెప్పారు. హోం ఓటింగ్ సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీలకు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇంటి నుండి ఓటు హక్కు వినియోగానికి ఎన్నికల సంగం నియమ, నిబంధనలు మేరకు షెడ్యూల్ తయారు చేశామని, ఆ ప్రకారం హోం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల స్పష్టం చేశారు.

## కస్టకాలంలో సేవలు అందించినవాళ్ళని మర్చిపోవద్దు



**బూర్గంపహాడ్, నవంబర్ 21 (మనంన్యూస్) :** కరోనా కష్ట కాలంలో కాని అతి భారీ వర్షాల అప్పుడు కానీ నియోజవర్గం మండల ప్రజలకు సేవలందించిన రేగా కాంతారావు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత రామ కొండారెడ్డి కాకుండా వేరే ఎవరైనా ఉన్నారా? ఈరోజు ఎన్నికలు రాగానే ఒక్కసారిగా నియోజకవర్గ ప్రజలపై ప్రేమ పుట్టుకొచ్చి సంక్రాంతి పండగ కి గంగిరెద్దు వచ్చినట్లు వచ్చి వెళ్ళిపోతారు ప్రజలారా వాళ్ల మాటలు విని నమ్మకండి.! గత ప్రభుత్వంలో ఉన్న పరిస్థితే వస్తుంది, మళ్ళీ మనకి పూటకి ఒక మాట చెప్పి ప్రజాక్షేత్రంలో కోట్లాడే దమ్ము ధైర్యం లేక ప్రజలని ప్రలోభం చేస్తారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి చేపట్టాలంటే మనం రేగా కాంతారావు ను గెలిపించుకోవాలి మీ అందరికీ ఆపదలో తోడున్న నాయకులని నమ్ముకొని ఉండి ప్రజాక్షేత్రంలో మీ అమూల్యమైన కారు గుర్తు పై వేసి గెలిపించండి.

## మైనారిటీ బాలుర గురుకుల కళాశాల లో దోబీ, బార్బర్ పోస్ట్ లకు దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాచలం, నవంబర్ 22 ( మనం న్యూస్) :** పట్టణం నందు గల తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాల ,కళాశాల యందు దోబీ, బార్బర్ పోస్ట్ లు భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను బయో డేటా తో పాటు, ఆధార్ కార్డు నకలు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలను నేరుగా పాఠశాలలో ఈ నెల 22 నుండి 25 వరకు, పనిదినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు సమర్పించగలరని కోరారు. సంప్రదించాల్సిన చిరునామా ఓల్డ్ రామ్స్ డిగ్రీ కాలేజ్ బిల్డింగ్, కొర్రాజులగుట్ట, భద్రాచలం. ఇతర వివరాలకు 8897755453, 6300708074 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిడి..

100% ఉత్తీర్ణతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.. ఐటీడీఏ డిడి మణెమ్మ



**కరకగూడెం, నవంబర్ 21 (మనం న్యూస్):** కరకగూడెం మండలం చిరు మల్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాల ను ఐటిడిఏ డిడి మనెమ్మ అకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉపా ధ్యాయులతో మీటింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ గణితం సైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయులతో రికార్డులను పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. పిల్లలకు గుణాత్మకమైన విద్యను అందించాలని వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక బోధన చేయాలని 100% ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని లేనియెడల వారిపై చర్యలు ఉంటాయని ఆమె అన్నారు. విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వంటశాలను పరిశీలించి వంట సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జగన్ వార్డెన్ సంపత్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈసం కృష్ణన్న గెలిపే లక్ష్యంగా ప్రచారం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డి పున్నంచంద్



**బూర్గంపహాడ్, నవంబర్ 21 (మనంన్యూస్) :** పినపాక గిరిజన నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఈసం కృష్ణన్న గెలుపే లక్ష్యంగా సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ జిల్లా నాయకులు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో నాగినేని ప్రోలు సారపాక బూర్గంపహాడ్ గ్రామాలలో అభ్యర్థి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నంచంద్ మాట్లాడుతూ ప్రజల మధ్య ఉండే వారిని గుర్తించాలి ప్రశ్నించే వారికే పట్టం కట్టాలని రంగుల జెండాలు మార్చే పాలకవర్గ పార్టీల అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం కత్తెర గుర్తు గోడ పత్రికలను విడుదల చేశారు.


# ఇల్లందులో పోటాపోటీగా కొనసాగుతున్న ప్రచార హోరు







**ఇల్లందు, నవంబర్ 21 మనం న్యూస్** ఇల్లందు నియోజకవర్గ పరిధిలో మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బీఎస్పీ పార్టీ సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ లతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థుల ప్రచార హోరు హోరెత్తుతున్నది నువ్వా నేనా అన్న పోటీ తత్వంతో గెలుపు నాదంటే నాదని ఇల్లందు గడ్డ ఇదే మా అడ్డ అని ఎవరికి వారే ప్రచారంలో ప్రజలను ఆకట్టుకునేందుకు తమ శక్తి వంచనకు మించి ప్రయత్నాలు చేస్తున్నారనటంలో అతిశయోక్తి లేదు ఇల్లందు గడ్డ ఇది నా అడ్డ అని ప్రతి పార్టీ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ మేమంటే మేమని ఈరోజు ఏదో ఒక ఊర్లో ఓ పార్టీలోంచి మరో పార్టీలోకి ప్రజలు మారి మేమున్నాము మేము వెంట అని నాయకులు ప్రజలను ఏరకంగా ప్రలోభాలకు గురిచేస్తుందో అదే తరహాలో ప్రజలు కూడా నాయకులను భ్రమించే విధంగా ప్రవర్తిస్తున్నారు అనడంలో సందేహం లేదు ఒక పార్టీ ఓ గ్రామ పంచాయతీలో ప్రచారానికి వెళితే మరో పార్టీ వ్యతిరేక దిశలో ఉన్న గ్రామ పంచాయతీలోకి వెళ్లి ప్రచారం కొనసాగిస్తూ ప్రజలకు హామీలు గుప్పిస్తూ మేము గెలిస్తే ఫలానా హామీలు ఇస్తామని చెప్పి ప్రజలను ఆకట్టుకోవడానికి శతవిధాల కృషి చేస్తున్నారు అందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హరి ప్రియ నాయక్ చిన్నపిల్లలు ఉంటే ఎత్తుకొని వాళ్ళని ఆడిస్తూ పాడిస్తూ వాళ్లతోనే ఉమైకమై ప్రజలను ఆకట్టుకోవడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు అందులో భాగంగా పార్టీలు వ్రాయించిన అభ్యర్థులను ప్రసాదం చేసుకోవడానికి బుజ్జగింపులు కూడా చేస్తున్నారు అవసరమైతే పార్టీలో మీకు సరైన సమాధానం కల్పిస్తూ హోదాను ఏర్పాటు చేస్తామని ప్రలోభాలకు గురిచేసిన విసికి వేసారి వేరే పార్టీలోకి మారిన అభ్యర్థులు తిరిగి పార్టీలోకి రావడానికి సుముఖంగా మీరు ఎంత ప్రయత్నించినా ఆశలు అడియాశలైతున్నాయి ఏది ఏమైనప్పటికీ ఓడిపోతాము ఓడిపోతామేమోననే భయం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది వారి ముఖారవిందములో ఓవైపు షాడో ఎమ్మెల్యేగా పేరుపొందిన వ్యక్తి ఈ మధ్యకాలంలో ప్రజలను కలవడం లో కూడా సంశయిస్తూ కార్లలో ప్రయాణం చేస్తూ అభ్యర్థి హర్పియా నాయక్ మాత్రము మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తున్నాడు తను మాట్లాడే పరిస్థితిలో కొన్ని పొరపర్చాలు జరుగుతున్నాయని గత రెండు రోజుల నుండి తను ఎక్కడ ఎవరిని బుజ్జగింపులో కూడ ప్రమేయం లేకుండా ఉండడం కోసం ప్రయత్నిస్తున్నారు. మరోవైపు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో విజయం నాదే నన్నంత ఇది తో ప్రచారం కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు ఓవైపు ప్రత్యర్థులపై తనదైన శైలిలో తనదైన శైలిలో ప్రచారం కొనసాగిస్తూ విజయ బాట నడుస్తున్నానంత ఉత్సాహంతో ప్రచారం కొనసాగిస్తున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పది స్థానాలను గెలుస్తామని దృఢ సంకల్పంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహాయ సహకారాలతో పార్టీ అభివృద్ధితో పాటు తన గెలుపుకు నాంది పలికే విధంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు మరోవైపు బిజెపి సిపిఐ సిపిఎం బీఎస్పీ ఇండిపెండెంట్ అభ్యర్థులు వారి వారి శైలిలో ఈ దఫా గెలుపు మాదే నేనే నియోజకవర్గ ఎమ్మెల్యే ను అంటూ తమ ప్రచార రథాలను నియోజకవర్గ పరిధిలో పరిణిస్తూ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ నేనంటే నేను నీ ప్రచార రథాలను ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి తమ శక్తి వంచన లేకుండా నియోజకవర్గ పరిధిలో నామినేషన్ దాఖలు చేసిన ప్రతి అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ప్రచారాలను ముమ్మరం చేస్తున్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలతో మూడో తారీకు లెక్కింపున ఎవరు విజయకేతనం ఎవరు ఎగురవేస్తారో విజయం వారిదే అని రాజకీయ విశ్లేషకులు వేచి చూద్దామని తమ అభిప్రాయాలను వెళ్ళబుచుతున్నారు..





## ఇందిరానగర్‌లో ప్రజా క్షేమమే సిపిఎం ధ్యేయం

**ఇల్లందు, నవంబర్ 21 (మనంన్యూస్)** : ఇల్లందు మండలం ఇందిరానగర్ గ్రామపంచాయతీలో మంగళవారం సిపిఎం నాయకులు దుగ్గి కృష్ణ గెలుపు ను కాంక్షిస్తూ ఆలేటి కిరణ్ జై బున్నిసా, నేతృత్వంలో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి వారు ప్రచారం కొనసాగిస్తూ కార్మిక, కర్షక, రైతు సంక్షేమం తో పాటు ప్రజా క్షేమమే సీపీఎం ధ్యేయంగా పనిచేస్తున్నదని కాబట్టి సిపిఎం పార్టీ అభ్యర్థి గా తు పోటీ చేస్తున్న కామ్రేడ్ దుగ్గి కృష్ణ గెలిపించాలని సిపిఎం మండల నాయకులు ఆలేటి కిరణ్, ఎండి జేబున్నిసా పిలుపునిచ్చారు. ఈనెల 30వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా దుగ్గి కృష్ణ ను గెలిపించాలని ఇందిరానగర్ గ్రామ పంచాయతి లోని సుందరయ్య నగర్ లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ ప్రజల కోసం వారి సమస్యల పట్ల అనేకమార్లు ఉద్యమాలు చేసి



సమస్యలు పరిష్కరించ గలిగిందని అసెంబ్లీ అభ్యర్థిగా సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించు కున్నట్లయితే ఈ నియోజకవర్గంలోని అన్ని సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమిస్తామని వారు అన్నారు. కావున ప్రతి ఒక్కరు సిపిఎం పార్టీకి ఓటు వేసి గెలిపించ వలసిందిగా కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కొడెం బోస్ సీనియర్ నాయకులు ఎండి అబ్బాస్, సోమ కృష్ణ, సోమ సుజాత, కోడెం బాయమ్మ, బోయిన లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్, బీజేపీ ఒక తాను ముక్కలే

### రోడ్ షోలో పొంగులేటి, తుమ్మల

**పాల్వంచ, నవంబర్ 21(మనం న్యూస్ ) :** రాష్ట్రం లోని భారత్ రాష్ట్ర సమితి, కేంద్రం లోని బీజేపీ ఒక తాను ముక్కలేనని కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. కాంగ్రెస్ బలపర్చిన కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపును కోరుతూ.. మంగళవారం పాల్వంచ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు బలంగా వీస్తున్నాయని.. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం తథ్యం అన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. కొత్తగూడెంలో వనమా కు గడ్డు కాలమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎమ్ ఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, ఐతా గంగాధర్ లు పాల్గొన్నారు.



# మహబూబాబాద్



## గూడూరు లో బహిరంగ సభకు ఏర్పాట్లు

**గూడూరు, నవంబర్ 21 (మనం న్యూస్) :** గూడూరు మండలం 25న ఉదయం 11: గంలకు ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గూడూరు లో బహిరంగ సభ నిర్వహించనున్నారు. సభ స్థలాన్ని, హెలిప్యాడ్ ప్రాంగణ స్థలాన్ని గిరిజన సంక్షేమా శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి , పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ బిందు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం , గూడూరు మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, వల్లపు శ్రీను, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతి రాథోడ్

**గూడూరు నవంబర్ 21 (మనం న్యూస్) :** మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ మంత్రి సత్యవతి రాథోడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బిందు , మహబూబాబాద్ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, గూడూరు మండల సుచిత్ర బాలు నాయక్ , మండల అధ్యక్షులు వేం వెంకటకిష్టా రెడ్డి , వైస్ ఎంపీపీ ఆరే వీరన్న , ఎంపీటీసీ ల మండల ఫోరమ్ అధ్యక్షులు కిషన్ నాయక్ , మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, నూకల సురేందర్, చీదుల వెంకన్న, సోమునాయక్, పెసరి శివ, భాస్కర్ నాయక్, రహీమ్, వల్లపు శ్రీను, మండల కొమురయ్య, కటార్ సింగ్, కత్తి వెంకన్న, బొంత రాములు, నూకల అశోక్, రవి నాయక్, సురేష్ నాయక్, మండల కుమార్, బోడ ఎల్లయ్య, ఒగ్గుల విజయ్, బోడ సూరయ్య, సంపంగి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఘన సన్మానం



**గూడూరు, నవంబర్ 21 (మనం న్యూస్) :** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఘన సన్మానం గూడూరు మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న ని గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎద్ల నరేష్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి,జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు,జిల్లా నాయకులు నాయకులు అర్రేమ్ వీరస్వామి,నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి హెచ్చు శివ,గూడూరు పట్టణ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య,మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్,గోపగాని మహేందర్,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారవత్ కిషన్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ,మండల నాయకులు రాసమల్ల రాములు,వార్డు సభ్యులు శ్రీను,యూత్ నాయకులు లక్ష్మణ్,అజ్మీరా సురేష్,రాజు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం





**గార్ల, నవంబర్ 21 (మనం న్యూస్) :** ఇందిరమ్మ రాజ్యం తోనే బంగారు భవిష్యత్ ఏర్పడుతుందని అధికార పార్టీ నేతలు చెప్పే మాయమాటలకు ఎవరు మోసపోవద్దని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు మంగళవారం గార్ల మండల పరిధిలోని తిల్లాపురం గండి తండా బుద్దారం వెంకటాపురం మద్రిగూడెం సరిహద్దు తండా మూడు తండా పూసల తండా రాంపురం గ్రామాలలో వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు గ్రామ మహిళలు మంగళ హారతులతో పూల వర్షంతో డప్పు వాయిద్యాల మధ్య కోరం కనకయ్యకు ఘన స్వాగతం పలికారు తొలుత గ్రామంలోని బొడ్రాయి ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ పథకాలతో అభివృద్ధి సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వివరించారు బిఆర్ఎస్ బిజెపి పార్టీల దొంగ హామీలను మాయమాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి పిపిసిఎస్ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్ వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాస్ ఎంపీటీసీ వెంకట్ లాల్ తాళ్లపల్లి కృష్ణ శంషాద్ బేగం భూక్య నాగేశ్వరరావు కుమార్ పాషా జగదీష్ హతిరాం పృధ్వి పతంగి సత్యనారాయణ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 24న కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

### ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ డాలి శర్మ ..



**తొర్రూరు, నవంబర్ 21 (మనం న్యూస్):** తొర్రూర్ మండల కేంద్రంలో ఈనెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే ప్రియాంక గాంధీ విజయభేరి సభ స్థలాన్ని పరిశీలించిన ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ డాలి శర్మ ..(ఏఐసీసీ బృందం) ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాయ మాటలు చెబుతూ ఎలాంటి అభివృద్ధి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రభుత్వం మొత్తం అవినీతిమయం ల్యాండ్ స్కాం లిక్కర్ స్కాం సాండ్ స్కామ్ తో వెలదీస్తున్నది. ఈ ప్రభుత్వం స్కాముల ప్రభుత్వముగా మారింది మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న తెలంగాణ ప్రభుత్వం ఎంతమంది మహిళలను ప్రోత్సహించిందో చెప్పాలన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం లో 26 సంవత్సరాల యువతికి సీటు కేటాయించడమే దీనికి నిదర్శనం అని అన్నారు మహిళలు ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 35 వేల మంది మిస్ అయ్యారు మహిళల మిస్సింగ్ లో తెలంగాణ నెంబర్ వన్ అని అన్నారు. ఇంతమంది మహిళలు మిస్సయిన కనీసం ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయని ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో హామీలు ఇచ్చినవన్నీ నెరవేరుస్తున్నాం అని అన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సైనికుడిలా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ హాయంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి యశస్వి రెడ్డి ,పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు



**గూడూరు, నవంబర్ 21 (మనం న్యూస్) :** గూడూరు మండల కేంద్రంలో అంబరాన్ని అంటిన సంబరాలు, బోనాలు, బతుకమ్మల తో పెద్ద ఎత్తున స్వాగతం పలికిన గూడూరు మండల కేంద్ర ప్రజలు శంకరన్న కి తోడుగా మంత్రి సత్యవతి రాథోడ్ గారు అభివృద్ధి కి పట్టం కట్టే నాయకుడికే మా ఓటు, మా గూడూరు మండలం ఎమ్మెల్యే శంకరన్న గారికి అండగా ఉంటుంది. గులాబీ జనసంద్రంగా మరోనా గూడూరు మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి....బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ని చూసి ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు గూడూరు మండల కేంద్రంలో చంద్రుగూడెం, గొల్లగూడెం, వద్దెరగూడెం, గూడూరు టౌన్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గారు ప్రతీ ఇంటికి, ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి. రానున్న ఎన్నికలలో బిఆర్ ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతీ ఇంటికి, ప్రతీ గడపకు వెళ్లి గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులను స్వయంగా కలిసి మాట్లాడాలని అన్నారు. అభివృద్ధి వైపే మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి 50 వేల ఓట్ల మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావడాని ఎవరు అడ్డుకోలేరని తెలిపారు.

# అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం రెడ్యా నాయక్

మాట ఇస్తే మడమ తిప్పేది లేని వ్యక్తి రెడ్యా.

ప్రతి గ్రామ గ్రామాన గుండెలకు హత్తుకుంటున్న ప్రజానీకం

కాంగ్రెసును బంగాళాఖాతంలో కలపాలి:కెసిఆర్



**మరిపెడ, నవంబర్ 21 (మనం న్యూస్) :** వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డి ఎస్ రెడ్యా నాయక్ గెలుపును కోరుతూ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 60 ఏళ్ల కళ్ళను సహకారం చేసి గోదావరి జలాలతో డోర్నకల్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి ఏటా రెండు పంటలు పండించే విధంగా కష్టపడిన నాయకుడు మీ రెడ్యా నాయకాని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అసలు నష్టం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణను ఆంధ్రాలో కల్పింది కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. ఆరు నూరైనా అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని జోషియం చెప్పారు. కాంగ్రెసును నమ్మితే అభివృద్ధి అధోగతి అవుతుందన్నారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి సోపానం అన్నారు. నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే తిరిగి బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తండాలను గ్రామపంచాయతీలు చేసి అభివృద్ధి చూపించామన్నారు. రాష్ట్రంలో రైతు బీమా ఏ విధంగా ఉందో అదేవిధంగా 93 లక్షల నిరుపేద కుటుంబాలకు కేసీఆర్ బీమా భీమా కల్పించబోతున్నామని తెలిపారు .చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించుకొని 33 జిల్లాలు చేసుకున్నామన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 20వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చామన్నారు. రైతుబంధు రూపాయలు 16 వేలకు పెంచుతామన్నారు. ఆసరా పెన్షన్ దశలవారీగా 5000 రూపాయలు ఇస్తామన్నారు . హరహత కలిగిన ప్రతి మహిళకు 3000 రూపాయలు పింఛన్ ఇస్తామన్నారు. ప్రజల నాడీ తెలిసిన ప్రజా నాయకుడు రెడ్యా నాయక్ అని కొనియాడారు. చేసే పనులే చెప్పడం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం ఆయన నైజాం.. మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేసే నాయకుడు, అభివృద్ధికి చిరునామాగా డోర్నకల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన అభివృద్ధి ప్రదాత రెడ్యా నాయక్ అన్నారు. రెడ్యా నాయకులు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రెడ్యా హోదాను పెంచుతానన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామ సహాయం సత్యనారాయణ రెడ్డి,ఏడు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు మున్సిపాలిటీ చైర్ పర్సన్లు ,తదితరులు పాల్గొన్నారు.

# సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీ లక్ష్యం



**తొర్రూరు, నవంబర్ 21( మనం న్యూస్):** బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గారి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూరు పట్టణంలో వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అద్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీ లక్ష్యం అని తెలిపారు.బీజేపి మేనిఫెస్టో విడుదలైన తర్వాత ప్రజల్లో బీజేపీ పట్ల అపారమైన నమ్మకం, విశ్వాసం పెరిగింది అని తెలిపారు.బీసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక న్యాయ హామీ ల పట్ల ఆయా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది అని తెలిపారు.బీజేపి తోనే సుస్థిర పాలన సాధ్యం అని తెలిపారు.రైతులకు వడ్లకు 3100/ మద్దతు ధర, పుట్టిన ప్రతీ ఆడబిడ్డ కు రెండు లక్షల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ వంటి హామీలు మేనిఫెస్టో లో పొందుపరచడం తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా గారలు విస్తృత ప్రచారం చేయడం తో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని, ఖచ్చితంగా తెలంగాణా లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.పాలకుర్తి స్థానిక నేత,రైతు బిడ్డ బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గారిని గెలిపించి స్థానికేతరులైన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తరిమి కొట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, బూత్ అద్యక్షులు సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ శివ,కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం : డాక్టర్ రామచంద్రనాయక్



**డోర్నకల్, నవంబర్ 21(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారంలో భాగంగా డోర్నకల్ మండల కేంద్రంలోని గొల్లగూడెం, టేకులతండా, గొల్లచెర్ల, కొత్త దుబ్బ తండా, కొత్త తండా, వెన్నారం, రాముతండా, గ్రామాలలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రామచంద్రు నాయక్ కు గ్రామాలలో కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతూ ఊరేగింపుగా గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఉయ్యాలవాడ గ్రామంలో స్వర్గస్తులైన తాళ్లూరి బాబురావు చిత్రపటానికి నమస్కరించి పూలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టేకులతండా గ్రామాలలో ప్రచారంలో భాగంగా డాక్టర్ రామచంద్రనాయక్ టిఆర్ఎస్ పార్టీని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కెసిఆర్ నియోజకవర్గంలోనూ రెడ్యానాయక్ కుటుంబం పాలనకు చరమగీతం పాడాలని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో రెడ్యానాయఖ్ కుటుంబం తప్ప ఎవరైనా బాగుపడ్డారా అని అన్నారు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ప్రజల శ్రేయస్సుకై ఎలాంటి ఫలాలను అందించలేదని సంక్షేమ పథకాల పేర్లు చెప్పి అవి ఎవరికి అందని ద్రాక్ష గానే ఉన్నాయన్నారు. కుటుంబంలో ఒక సభ్యుడుగా ఆశీర్వదించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు రైతులకు వ్యవసాయ సామాగ్రి ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, వృద్ధులకు పెన్షన్, వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ 6 గ్యారంటీలతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ మండల అధ్యక్షుడు జగదీష్ కాసం శేఖర్ బానోతు రాము, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు అభయం ఇచ్చిన ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, నవంబర్ 21 (మనం న్యూస్) :** తొర్రూరు పట్టణంలో పనిచేస్తున్న హమాలీలను (ఏఐటీయూసీ) ఈరోజు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ గారు కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంలో రోడ్డు మీద పనిచేసే కార్మికులకు అదే విధంగా బండ కార్మికులకు ,సివిల్ సప్లై కార్మికులకు దాదాపు 150 కుటుంబాల కార్మికులను కలుసుకొని, రేపు 30వ తేదీన జరగబోయే శాసనసభ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి యశస్వినీ రెడ్డి గారి చేతి గుర్తుకు ఓటు వేయవలసిందిగా కోరారు .అలాగే మీ సమస్యలు ఏమి ఉన్నా నేను ఎన్నికల తర్వాత తప్పక పరిష్కరిస్తామని ,అదేవిధంగా మీకు మధ్యాహ్నం , సాయంత్రం మీరు విశ్రాంతి తీసుకోవడానికి కోసం ఒక వెయిటింగ్ హాలిని నిర్మించి మీకు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హర్షాతిరేకాలు హమాలీలు వెలుగుచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి గారు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య, గారు రోడ్డు మీద కార్మికుల నాయకులు వీరన్న, అదేవిధంగా సివిల్ సప్లై నాయకులు ప్రభాకర్ ,బండ కార్మిక ఉపాధ్యక్షులు మంగళంపల్లి ఎల్లయ్య గారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి దయాకర్ రావు గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

దయన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

మునిసిపల్ 11వ వార్డు కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి నాగరాజు



**తొర్రూర్, నవంబర్ 21 (మనం న్యూస్)** : అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోరుకుంటూ మంగళవారం పట్టణ కేంద్రం లోని 11వ వార్డు లో కర్నె నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. దయన్న ను భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను అభ్యరించారు. గడప గడపకు తిరుగుతూ బీ ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శి చింతల సందీప్,యూత్ అధ్యక్షుడు చింతల రాజు, ప్రవీణ్, సోమన్న, నరేష్, సాగర్, మధు, సంతోష్, వినయ్, సాయి, యుగంధర్,ఓ.సందీప్, కార్తీక్, పైండ్ల వెంకటయ్య, మడిపెద్ది సమ్మక్క, సన్నీ, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దగా కోర్ దయాకర్‌ను తరిమికొట్టాలి..

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్వినీ రెడ్డి

**తొర్రూరు, నవంబర్ 21 (మనం న్యూస్ ) :** తొర్రూరు మండలం మడిపల్లి, కంటాయపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్వినీ రెడ్డి.అనంతరం ఆమె మాట్లాడుతూ వీరనారి చాకలి అయిలమ్మ పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి గడ్డ.చాకలి అయిలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని గడిల పాలను బద్దలు కొట్టాలని నయా నిజాం కేసీఆర్ ను దగా కొరు దయాకర్ రావు ను తరిమికొట్టడనికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే గా తనని గెలిపిస్తే నియోజక వర్గానికి ఇండస్ట్రియల్ తీసుకు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పింస్తానని ఎమ్మెల్యే గా గెలిపిస్తే నాకు వచ్చే జీతం కూడా మీ అందరి అభివృద్ధి కోసం ఉపయోగిస్తాం. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీ పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని మన పథకాలను చూసి కాపీ కొట్టి 100 రూపాయలు తగ్గించి చేశారని అవి నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అధిక మెజారిటతో తనని గెలిపించాలని కోరారు.

# మన రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకోవాలి

## – ముఖ్యమంత్రి కేసీఆర్



**వైరా, నవంబర్ 21(మనం న్యూస్ ):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. హాట్రిక్ విజయమే లక్ష్యంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పోలింగ్కు సమయం దగ్గర పడుతుండటంతో ప్రచారంలో మరింత జోరు పెంచారు. అందులో భాగంగా మంగళవారం వైరాలో బిఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ కు మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. హెలికాప్టర్లో చేరుకున్న ఆయన్ను ఎమ్మెల్యేలు మంత్రులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కెసిఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. టిఆర్ఎస్ పార్టీ అంటే పేదల సంక్షేమ పార్టీ అని అన్నారు.సంక్షేమం చేసాము... రైతాంగం అభివృద్ధి కోసం ఆలోచన చేసింది బీ ఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రైతు బంధు ను పుట్టించింది బీ ఆర్ఎస్ పార్టీనె నని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 7500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేశారు అని చెప్పారు.రైతు బంధు ఉండాలంటే వైరా కు ఎమ్మెల్యే గా మదన్ లాల్ గెలవాలి గెలిపించాలి అని పిలుపునిచ్చారు. ఒకపక్క తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూనే అదే సమయంలో ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు వేశారు.మధిర కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్కను చిత్తూ చిత్తూ గా ఓడించాలని కామెట్స్ చేశారు. పొంగులేటి పై అసెంబ్లీ గేటు తాకనివ్వటానికి వాడేవాడని ప్రశ్నించారు. పరోక్షంగా హైదరాబాద్ లో నోట్ల కట్టలు దొరుకుతున్నాయి ఆరోపించారు. తుమ్మలను కాంగ్రెస్ ప్రభుత్వమును ఉద్దేశించి సీతారామ లాంటి ప్రాజెక్ట్ లను 50 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గోదావరి జలాలు పక్కనే పెట్టుకుని తాగేందుకు నీళ్ళు ఇవ్వలేదన్నారు. మంచినీళ్లు ఇయ్య చేతగాని వాళ్ళు ఈరోజు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు. వైరా రిజర్వాయర్ లో నీళ్ళు ఎండిపోతున్నాయని ఎంపి నామా నాగేశ్వరరావు కోరడంతో చిటికెలో నీళ్ళు ఇచ్చాము అని తెలిపారు. అసెంబ్లీకి ఎవరిని గెలిపించి పంపాలో తమ చేతుల్లో ఉందని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మనమంతా కలిసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మనమే పరిపాలించుకోవాలంటూ మీ అమూల్యమైన ఓటుని బీ ఆర్ఎస్ ప్రభుత్వానికె వేసి గెలిపించాలని కోరారు. సభ ముగించిన అనంతరం హెలిప్యాడ్ వద్దకు చేరుకుని డోర్నకల్ సభకు హెలికాప్టర్లో సీఎం కెసిఆర్ బయలుదేరి వెళ్లారు .ఈ సభలో ఎంపీ నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర,బండి పార్థసారధి రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు, అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనా చారి,ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్, బీఆర్ఎస్ నాయకుడు సంభాని చంద్రశేఖర్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే మండలానికి ఒక ఎమ్మెల్యే ఉంటాడు

## ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య
## ప్రతి ఇంటికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించాను
## ప్రజా ఆకాంక్ష మేరకు పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి



**సత్తుపల్లి, నవంబర్ 21(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మండలానికి ఒక ఎమ్మెల్యే ఉంటాడని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్తుపల్లి మండల పరిధిలోని తాళ్ళమడ, బేతుపల్లి, గంగారం, రామ గోవిందాపురం, పాకల గూడెం, కిష్టాపురం, తుంబురు, సదాశివునిపాలెం, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి లో ప్రతి ఇంటికి సంక్షేమ అభివృద్ధి పలాలు అందించానని, ప్రజా ఆకాంక్ష మేరకు పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. సత్తుపల్లి లో ముఖ్యమంత్రి కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రవాలు చేపట్టామని 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ కా ిస ఆ ర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎందుకు గుర్తుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. ఓటు అనే వజ్రాయుధం లాంటి ఓటు హక్కును వినియోగించుకునే ముందు ఒక్క క్షణం ఆలోచించి మీకోసం మీ సేవకుడిగా పనిచేసే ప్రభుత్వాన్ని కోసం నిరంతరం సేవ చేసే వ్యక్తులను ఆశీర్వదించాలని కోరారు. 30వ తారీఖున జరుగు సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కే రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు, గోగులమూడి బాలాజీ రెడ్డి, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం



**వైరా, నవంబర్ 21(మనం న్యూస్ ):** సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్ర విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్య నగర్ నందు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి భూక్యా వీరభద్రం ఎన్నికల కరపత్రాన్ని, ఈవీఎం బ్యాలెట్ నమూనా పత్రాన్ని పంపిణీ చేస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసశారు.చట్టసభలలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేకపోవడం వలన పేదల సమస్యల పైన చర్చించే అవకాశం లేకుండా పోతుందని, కష్టజీవుల కోసం పోరాడుతున్న భూక్యా వీరభద్రాన్ని గెలిపించడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజలు ఆలోచించి సిపిఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, కురుగుంట్ల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహన్ రావు, దేవబత్తిని లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.



# మాటల గారడీ కేసీఆర్ ని తరిమికొడదాం..

## చేతల్లో చూపే కాంగ్రెస్ కు పట్టం కడదాం..
## పొంగులేటి ప్రసాద్ రెడ్డి పిలుపు
## పడమటి తండా నుండి 250 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక
## సర్పంచ్, వార్డు సభ్యులకి ఘన స్వాగతం పలికిన దయాకర్ రెడ్డి..

**ఖమ్మం రూరల్, నవంబర్ 21(మనం న్యూస్):** మాటలతో గారడీ చేసే బీఆర్ ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి.. కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ కుటుంబాన్ని ఇంటికి పంపిద్దామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీనగర్ కాలనీలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పడమటితండా(జాన్ బాద్ తండా)కు చెందిన 250 కుటుంబాలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారందరికి ప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారినుద్దేశించి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన 9 సంవత్సరాల్లో బీ.ఆర్.ఎస్ మాటల గారడితో ప్రజలు విసిగిపొయారని విమర్శించారు. ముఖ్యంగా పథకాల పేరుతో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగించారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. డబ్బు సంచులతో మళ్లీ ప్రజలను ప్రలోభాలకు గురి చేసేందుకు బీ.ఆర్.ఎస్ శ్రేణులు సిద్ధమయ్యాయని, జనాల నుండి బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం దోచుకున్న డబ్బుని ప్రతి ఒక్కరూ తీసుకొని ప్రజాపాలన చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ఇందిరమ్మ రాజ్యన్ని తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా నిలిచాయని, అదేస్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో మేనిఫెస్టోని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలొ బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకూ మేలు జరుగుతుందని హామీ ఇచ్చారు. పార్టీలొ చేరిన వారిలో జాన్ బాద్ తండ సర్పంచ్ మాలోత్ పద్మ బోజ్యా, వార్డు సభ్యులు బానోత్ శాంతా, బానోత్ భారతి, మాలోత్ శ్రీను, భుక్యా శ్రీలత, మలోత్ రావుజీ, రవి, బానొత్ వీరన్న, రెడ్యా, గొపి, రమేష్, మంగ్య, చినబాబు, వెంకన్న, సురెష్, లచ్చు, గుగులోత్ రమ్య, బావుసింగ్, గాంధీ, జాటోత్ ఉపేందర్, దరావత్ మోహన్, రాంబాబు, రమేష్ తదితరులు ఉన్నరు.